# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

04.01.2026 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 182 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


# వాడీవేడిగా..

## మూడోరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

### సమస్యలపై బీజేపీ ఎమ్మెల్యే ప్రస్తావన ▪ చనాక కోరాట నిర్వాసిత సమస్యలపై పాయల శంకర్ వెల్లడి



**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు శనివారం ప్రారంభం అయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా బీజేపీ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా నీటిపారుదల ప్రాజెక్టులు, నిర్వాసిత రైతులకు పరిహారం, సాగునీటి సౌకర్యాలపై ప్రభుత్వాన్ని నిలదీశారు బీజేపీ ఎమ్మెల్యేలు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతుల సమస్యలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సభలో లేవనెత్తారు. చనాక కోరాట ప్రాజెక్ట్ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2 లో



# ఆగని దాడులు

- బంగ్లాలో వరుస దాడుల్లో హిందువుల హతం
- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

4

బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులు అమానవీయ స్థాయికి చేరుకున్నాయి. షరియత్‌పూర్ జిల్లాలో అల్లరి మూకల చేతిలో సజీవ దహనానికి గురైన హిందూ వ్యాపారి ఖోకన్ దాస్ (50) చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ ఘటన అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది.


# సోయా రైతుల ఆందోళన

### అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఆదిలాబాద్ రైతులు హడావుడి..

### సోయాబీన్ పంటను కొనుగోలు చేయడం లేదని ఆవేదన..



## పేదలకు అండగా నిలవడమే లక్ష్యం



అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు

అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

2

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి

2



## కొండగట్టు పునర్జన్మనిచ్చింది

2

### అంజన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

## ఆనాడు విపక్షంలో అన్నదేమీ.. ఇప్పుడు చేస్తున్నదేమిటి

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా
- నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

మంత్రి ఉత్తమ్ కుమార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు.

3



## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

3

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయినా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. శనివారం సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు.





## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

### పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి

వివరాలు 2లో

## మావోయిస్టుల కీలక నేతలు సరెండర్



- బార్సే దేవా, కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు
- మరో 20మంది నక్సలైట్లు కూడా..
- ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు

2

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

### ఎదురు కాల్పుల్లో 14 మంది నక్సల్స్ హతం

**రాయపూర్, జనవరి 3:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 14మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం

మిగతా 2 లో



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | ఆదివారం 4 జనవరి 2026



## ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయి-ంలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

# మావోయిస్టుల కీలక నేతలు సరెండర్

**బార్సే దేవా, కంకణాల రాజిరెడ్డి లొంగుబాటు**

**మరో 20మంది నక్సలైట్లు కూడా..**




**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్‌ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్‌ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఘాఒఖీ 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

# అసెంబ్లీ వద్ద హైటెన్షన్..

**సోయా పంట కొనుగోలు చేయట్లేదని రైతుల ఆందోళన**

**అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద అదిలాబాద్ రైతులు హడావుడి..**

**సోయాబీన్ పంటను కొనుగోలు చేయడం లేదని ఆవేదన..**

**మంత్రిని కలుస్తామన్న రైతులు.. ఐదుగురికే పర్మిషన్ ఇచ్చిన పోలీసులు..**

**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద అదిలాబాద్ రైతులు హడావుడి చేశారు. అసెంబ్లీ లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అధిక వర్షపాతం కారణంగా సోయా బీన్ పంటకు నష్టం వాటిల్లింది. రంగు మారిందని సోయా బీన్ పంటను కొనుగోలు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా రైతులం మంత్రిని కలవడానికి వచ్చామని పేర్కొన్నారు. కేవలం ఐదుగురు రైతులను మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు తేల్చి చెప్పారు.అయితే, 2,80,000 క్వింటాల్ కి పైగా సోయాబీన్ పంటను కొనుగోలు చేయాల్సి ఉంది.. రైతుల దగ్గర నిలువ ఉన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 24,000 మంది రైతులు 72 ఎకరాలలో సోయా బీన్ సాగు చేశారు. 4,32,000 క్వింటాల దిగుబడి వస్తుందని అంచనా కానీ అంతకంటే ఎక్కువనే వచ్చింది. 6, 280 మంది రైతుల వద్ద 1,64,000 క్వింటల్ పంట ప్రభుత్వం కొనుగోలు చేసింది. వచ్చిన రైతులందరినీ పంపిస్తేనే లోపలికి వెళ్తామని రైతులు తెలిపారు. పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు.

# మూడోరోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

కోట్లాది రూపాయల విలువ చేసే భూములకు లక్షల రూపాయలే పరిహారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. పదేళ్లు అయ్యిందన్నారు. నీళ్లు రాలేదని.. పరిహారం రాలేదని ఆదిలాబాద్ రైతులు పాదయాత్రగా హైదరాబాద్‌కు వచ్చారని తెలిపారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసి వెంటనే భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. జైనాథ్‌పూర్ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు. నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని... ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రిని కలిసినా ÷ళ్లు కదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే రెండు మండలాల్లో సాగునీరు అందుతుందన్నారు. రైతులకు భారీ లాభం



చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ డిమాండ్ చేశారు. అలాగే ప్రిప్రీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా వేగంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువల ఆధునీకరణకు రూ.2,000 కోట్లు కేటాయించాలని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. రెండు వేల కోట్లు విడుదల చేస్తేనే నిజాంసాగర్ కాలువల ఆధునీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, స్వరాష్ట్రంలోనూ నిజామాబాద్ జిల్లా తీవ్రంగా నష్టపోయిందని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ మంత్రి నవ్వుతూనే ఉన్నారని, కానీ సమస్యలపై స్పష్టమైన చర్యలు లేవని బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే ÷డి రాకేష్ రెడ్డి ఆరోపించారు.

# అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేల గాఢ నిద్ర

**ఎమ్మెల్యేలు పాల్వాయి, ధన్‌పాల్, పవర్‌కునుకు**

**వైరల్‌గా మారిన వీడియోలు.. విమర్శలు**

**హైదరాబాద్, జనవరి 3:** అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తుండగా, బీజేపీ ఎమ్మెల్యేలు నిద్రపోయారు. బీజేపీ శాసనసభ్యులు నిద్రపోతున్న విజువల్స్ లైవ్ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ గుప్తా, సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ స్లీపింగ్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. శనివారం కృష్ణా, గోదావరి నదీ జలాలపై రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఓవైపు అత్యంత కీలకమైన పీపీటీ జరుగుతుంటే.. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యేలు పాల్వాయి హరీష్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పవర్ రామారావు పటేల్ ముగ్గురూ గాఢ నిద్రలోకి జారుకున్నారు. అసెంబ్లీని లైవ్ చూసిన అందరూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ప్రజా సమస్యలు



ప్రస్తావించాల్సిన చట్ట సభల్లో నిద్రపోవడం ఏంటని నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ సంఘటనపై చాలా మంది సామాజిక మాధ్యమాల్లో విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కేంద్రంగా చట్టసభలో ప్రజా సమస్యలు చర్చాల్సిన సన్నివేశంలో ప్రతినిధులు నిద్రపోవడం యేదైనా సరైన ప్రవర్తనేనా అన్న ప్రశ్నలను సంధిస్తున్నారు. రాష్ట్రం అంతా లైవ్‌లో సాగునీటి ప్రాజెక్టుల ప్రెజెంటేషన్ చూస్తుంటే ఎమ్మెల్యేలు ప్రత్యక్షంగా సభలో ఉండి నిద్రపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

**పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి**

**హైదరాబాద్, జనవరి 3:** నగరంలోని నానక్‌రామ్‌గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

**అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు**

**అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 3:** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82



లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

**అందెశ్రీ కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం**

ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం**

**అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 3:** గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి.గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మంజూరు



చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

# కొండగట్టు పునర్జన్మనిచ్చింది

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**జగిత్యాల, జనవరి 3:** ఏపీ ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కల్యాణ్‌శనివారం ఉదయం జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తిరుమల తిరుపతి దేవ స్థానం నిధులతో భక్తుల వసతి కోసం 96గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి పవన్ కల్యాణ్ భూమి పూజ చేశారు. పవన్ కల్యాణ్ తోపాటు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ 'కొండగట్టు అంజన్న అంటే నాకు సెంటిమెంట్. అంజన్న ఆశీస్సులతోనే ప్రమాదం నుంచి బయటపడ్డ కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అభివృద్ధికి నా వంతు సాయం చేస్తా' అని పవన్ అన్నారు. గతంలో దర్శనానికి వచ్చిన పుడు దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానం సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది. అంజన్న ఆశీస్సులతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పవన్ అన్నారు. గిరి ప్రదక్షిణ అంశాన్ని నా దృష్టికి తెచ్చారు. కొండగట్టు గిరి ప్రదక్షిణకు



సహాయం చేస్తామని పవన్ చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి పూర్తిగా సహకరిస్తున్నారని, ఆంజన్న ఆశీస్సులు ఆయనకు ఉండాలని పవన్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఏపీ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సీఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 3:** బీఆర్ఎస్ హయాంలోనే ఏపీ నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన



తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# పాలమూరుపై ఇరు పార్టీల దొంగాట

### కేసీఆర్, రేవంత్ తీరులపై మండిపడ్డ అరుణ

**హైదరాబాద్, జనవరి 3:** పాలమూరు జిల్లాను కేసీఆర్, రేవంత్ రెడ్డి రాజకీయాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ విమర్శించింది. పాలమూరు ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ఇద్దరికీ లేదు.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లతో ఒకరిపై ఒకరు నేపం నెట్టుకునే ప్రయత్నం తప్ప ఏం లేదు.. కేసీఆర్, రేవంత్ రెడ్డిలు ఇద్దరు పాలమూరు ప్రజలకు నష్టం చేసిన వారేనని మండిపడింది. జూరాల నుంచి నీళ్లు తీసుకోవాలని అనేక సార్లు చెప్పడం జరిగింది.. పాలమూరు రైతులతో ఆట ఆడుతున్నారని ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. ఇక, మాయ మాటలతో, మోసం చేసి.. మరోసారి అధికారంలోకి రావాలని కేసీఆర్ నాటకాలు ఆడుతున్నారని డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేసారు. తప్పులను వాళ్ళపై నెట్టి తప్పించుకోవాలని కాంగ్రెస్ నాటకం ఆడుతుంది. ఇద్దరు ఆడుతున్న నాటకంలో పాలమూరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.. పాలమూరు ప్రజలను పదేళ్లు కేసీఆర్ మోసం చేశారనే.. ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను



గెలిపించారు.. జూరాల అప్రోచ్ అయితేనే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని చెప్పుకొచ్చింది. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడానికి ఒక అడుగు కూడా ముందుకు పడటం లేదు.. డిండి ప్రాజెక్టుకి నీళ్ళు తీసుకెళ్లడంతో పాలమూరు ప్రజలకు అన్యాయం జరుగుతుందని బీజేపీ ఎంపీ అరుణ తెలిపింది. అయితే, పోటీలు పడి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్నారు.. దాని ఔట్ కమ్ ఏంటి? అని డీకే అరుణ ప్రశ్నించింది. డిండి ప్రాజెక్టుకి నీళ్ళు తీసుకెళ్ళడాన్ని గతంలో పార్టీలకు అతీతంగా వ్యతిరేకించడం జరిగింది.. జూరాల నీళ్లు తీసుకుని పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ ఆఖఫ్ టెకాప్ చేయండి అని సూచించింది. ఇంతకు ముందు చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కల్వకుర్తిలో కలపండి లేదా నాగర్ కర్నూల్, నల్గొండ అని దాని పేరు పెట్టండి అని కోరింది. అందులో పాలమూరు- రంగారెడ్డి రెండు లేవు.. పాలమూరు ప్రాంత ఎమ్మెల్యేలు ఎందుకు నోర్లకు ఎ÷-లాస్టర్ వేసుకున్నారని అడిగింది. డిండికి నీళ్ళు తీసుకెళ్తుంటే నోర్లు మూసుకొని, చోద్యం చూస్తున్నారంటూ మండిపడింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్ట్ పై ఎందుకు రివ్యూలు పెట్టడం లేదని డీకే అరుణ ప్రశ్నించారు. అలాగే, రివ్యూలకు నన్ను ఆహ్వానించడం లేదు.. కలిసి నిర్ణయం తీసుకుంటే ఏం ఇబ్బంది వచ్చిందని? ఎంపీ అరుణ అడిగింది. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పైనా ఇరిగేషన్ నిపుణులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో రివ్యూ పెట్టండి అని సూచించింది. వచ్చే మూడేళ్లలో పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసేలా సీఎం చొరవ తీసుకోవాలని కోరింది.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

### మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు

### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, జనవరి 3:** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు



కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

### సవరణ బిల్లును ఆమోదించిన అసెంబ్లీ

### బిల్లుల ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 3 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో



నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆనాడు విపక్షంలో అన్నదేమీ..
# ఇప్పుడు చేస్తున్నదేమిటి

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా

### నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

**హైదరాబాద్, జనవరి 3:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు



సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే
# ఎక్కడి పనులు అక్కడే

### అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి

### జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

**సూర్యాపేట, జనవరి 3:** తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా



సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

# బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : పొన్నం

**హైదరాబాద్, జనవరి 3 :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వివిధ వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, భూములు కూడా కేటాయించామని మండలిలో ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. గత ప్రభుత్వం కుల సంఘాలకు చేసిందేమీ లేదన్నారు. తమ సర్కారు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని.. అధికార, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. త్వరలో అన్ని కార్పొరేషన్లను బలోపేతం చేస్తామని తెలిపారు. వెనుకబడినవర్గాల నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొస్తామని వెల్లడించారు. శాసనమండలిలో శుక్రవారం



సభ్యులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత ప్రశ్నోత్తరాల సమయం, అనంతరం ప్రత్యేక ప్రస్తావనలు.. ఆ తర్వాత వినతులు ఇచ్చేందుకు కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ ఏడాది బ్జడెట్లో బీసీ కార్పొరేషన్ భవనాలకు నిధులు కేటాయించాలని భారాస మండలిపక్ష నేత మధుసూదనాచారి కోరారు.



సంపాదకీయం

# పులులతోనే అడవులకు మనుగడ!

పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్ధిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్ధిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్ధిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.




# బంగ్లాలో ఆగని మతోన్మాద దాడులు

## వరుస దాడుల్లో హిందువుల హతం

## తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి



**ఢాకా, జనవరి 3:** బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు. బంగ్లాదేశ్‌లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# 2029 నాటికి మూడేళ్లలోపే న్యాయం

## అమిత్ షా సంచలన ప్రకటన




**శ్రీ విజయపురం:** దేశవ్యాప్తంగా ఫోరెన్సిక్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాబోయే ఐదేళ్లలో రూ. 30,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. శనివారం శ్రీ విజయపురంలో నిర్వహించిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, ఫోరెన్సిక్ ఫలితాల విశ్లేషణలో లిలిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లిలిను వినియోగించనున్నట్లు తెలిపారు. దేశంలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులను మిషన్ మోడ్‌లో పరిష్కరించడమే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. నేరాల స్వభావం, సరళిని గుర్తించేందుకు త్వరలోనే లిలి'మోడస్ ఆపరేండి బ్యూరో'లిలిను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా 2029 నాటికి దేశంలో ఒక అత్యాధునిక న్యాయ వ్యవస్థను అమలు చేయనున్నామని, ఈ వ్యవస్థ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు అయిన దశ నుంచి సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు మొత్తం న్యాయ ప్రక్రియ మూడేళ్లలోపే పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అమిత్ షా భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు ఏళ్ల తరబడి సాగుతున్న విచారణలు, న్యాయ ప్రక్రియలకు స్వస్తి పలికి బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. 2022 నుంచి అమలు చేస్తున్న న్యాయ, క్రిమినల్ చట్ట సంస్కరణలు ఇప్పటికే సానుకూల ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ఆధునిక సాంకేతికతను నేర పరిశోధన వ్యవస్థలో సమగ్రంగా ప్రవేశపెట్టి, భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమ నేర పరిశోధనా వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చిదిద్దడమే ఈ భారీ పెట్టుబడి లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వివరించారు.

### ర్యాగింగ్, లైంగిక వేధింపులతో విద్యార్థిని మృతిపై

# యూజీసీ సీరియస్

**ఢిల్లీ:** సీనియర్ల ర్యాగింగ్, ప్రొఫెసర్ లైంగిక వేధింపుల కారణంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఓ విద్యార్థిని మృతి చెందడంపై తీవ్ర దుమారం రేగుతోంది. ఈ ఘటనను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) తీవ్రంగా పరిగణించింది. ఈ కేసుపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆదేశించింది. ఇందుకుగాను ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ధర్మశాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషాదకర ఘటనను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని యూజీసీ సీనియర్ అధికారి తెలిపారు. ర్యాగింగ్ వల్లే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందనే మీడియా నివేదికల ఆధారంగా సుమోటోగా కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. అయితే, విద్యార్థినిది ఆత్మహత్య కాదని.. సాధారణ మరణం అని కళాశాల అధికారులు పేర్కొన్నట్లు వివరించారు. ఈ ఘటనపై పోలీసు విచారణ కొనసాగుతోందని.. యూజీసీ ఒక నిజ నిర్ధరణ కమిటీని ఏర్పాటుచేసిందన్నారు. దోషులను వదిలిపెట్టమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమన్నారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న బాధితురాలిపై ముగ్గురు సీనియర్ విద్యార్థినులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. ఈ క్రమంలో ఆమెపై దాడి చేశారు. మరోవైపు ప్రొఫెసర్ అశోక్‌కుమార్ ఆ విద్యార్థినిని లైంగికంగా వేధించేవాడు. దాడిలో గాయపడిన బాధితురాలు చికిత్స పొందుతూ.. డిసెంబరు 26న ఆస్పత్రిలో ప్రాణాలు కోల్పోయింది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులను, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రొఫెసర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రోడ్డు విస్తరణలో మా మామ ఇంటినే తొలగించాం

## కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ



**ఢిల్లీ:** పని విషయంలో తనకు అందరూ సమానమేనని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గతంలో ఒకసారి రోడ్డు విస్తరణ పనులు చేపట్టినప్పుడు అడ్డుగా ఉన్న తన సొంత మామ ఇంటినే తొలగించినట్టు వెల్లడించారు. ప్రముఖ బాలీవుడ్ కొరియోగ్రాఫర్ ఫరా ఖాన్ యూట్యూబ్ వ్లాగ్‌లో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఫరా తన కుక్ దిలీప్‌తో కలిసి దిల్లీలోని గడ్కరీ నివాసాన్ని సందర్శించారు. ఈ క్రమంలో గడ్కరీ తన సతీమణి కాంచన్‌తో కలిసి ఫరా ఖాన్ వ్లాగ్‌లో పాల్గొన్నారు. తమ గ్రామంలో రోడ్డు వేయాల్సిందిగా ఫరా ఖాన్ కుక్ దిలీప్ వ్లాగ్‌లో గడ్కరీని అభ్యర్థించాడు. దీంతో అతడి ఇంటి మీదుగా రోడ్డు వేయాలని ఫరాఖాన్ చమత్కరించారు. అక్కడే ఉన్న మంత్రి సతీమణి కాంచన్ మాట్లాడుతూ ఒక ఘటనను వెల్లడించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉందని తన తండ్రి ఇంటినే కూల్చేశారని పేర్కొనడంతో అక్కడి వారు ఆశ్చర్యపోయారు. దీనిపై నితిన్ గడ్కరీ వివరణ ఇస్తూ.. గతంలో రోడ్డు విస్తరణ పనుల్లో సొంత మామ ఇంటినే కూల్చివేసినట్లు తెలిపారు. మరి తర్వాత కొత్త ఇల్లు కట్టించారా అని ఫరాఖాన్ అడగగా.. ఇల్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం నుంచి అందించే పరిహారం మాత్రమే ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ వ్లాగ్‌లో తన జీవితంలోని పలు ఆసక్తికరమైన విషయాలను కూడా కేంద్రమంత్రి పంచుకున్నారు.

# రూ.20 వేలకే బిహార్ అమ్మాయిలు..

## మంత్రి భర్త వివాదాస్పద వ్యాఖ్యలు

**డెహ్రాడూన్:** బిహార్ అమ్మాయిలపై ఉత్తరాఖండ్ మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి రేఖా ఆర్య భర్త గిరిధారి లాల్ సాహు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. రూ.20,000కే బిహార్ అమ్మాయిలు పెళ్లికి అందుబాటులో ఉన్నారని అల్మోరాలో జరిగిన ఒక కార్యక్రమంలో సాహూ అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతుండటంతో ఆర్జేడీ, కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు బీజేపీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. దీంతో తన వ్యాఖ్యలపై సాహు క్షమాపణలు చెప్పగా, ఆయనతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బీజేపీ పేర్కొంది.

## మంత్రి భర్త ఏమన్నారంటే..?

'మీరు వృద్ధాప్యంలో పెళ్లి చేసుకుంటారా? పెళ్లి చేసుకోలేకపోతే మీ కోసం బిహార్ నుంచి అమ్మాయిని తీసుకొస్తాం. రూ.20,000 నుంచి రూ.25,000కే అక్కడి నుంచి అమ్మాయిలను తెచ్చుకోవచ్చు' అని సాహు అన్నారు. ఈ వీడియో వైరల్ కావడంతో వెంటనే సాహు స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, తన మిత్రుడి వివాహాన్ని మాత్రమే తాను ప్రస్తావించానని చెప్పారు. అయితే తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధించి ఉంటే తాను క్షమాపణ చెప్పుకుంటున్నానని తెలిపారు. సాహు చేసిన వ్యాఖ్యలు బీజేపీ నైజాన్ని చాటుతున్నాయని బిహార్‌లోని విపక్ష ఆర్జేడీ, ఉత్తరాఖండ్ కాంగ్రెస్ విమర్శించాయి. బీజేపీ నేతలు రూ.10,000తో మహిళల ఓట్లు కొని, ఇప్పుడు బీహర్ నుంచి రూ.20,000-25,000కు అమ్మాయిలను తెస్తామని చెబుతున్నారని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ మండిపడ్డారు. బిహార్ అన్నా, బిహార్ మహిళలన్నా బీజేపీ సపోర్టర్లకు ఇలాంటి విషపు ఆలోచనలే ఉంటాయన్నారు. దేశంలోని మహిళలను సాహు అవమానించారని, అధికార బీజేపీ క్షమాపణలు చెప్పాలని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ గోడియాల్ డిమాండ్ చేసారు. బిహార్ మహిళా కమిషన్ సైతం స్పందించింది. మహిళలపై చేసిన వ్యాఖ్యలకు



గాను సాహుకు నోటీసులు పంపుతామని బీఎస్‌డబ్ల్యూఎస్ చైర్‌పర్సన్ అప్సర తెలిపారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వంలో తన భార్య మంత్రిగా ఉండగా మహిళలపై ఇంత దారుణమైన వ్యాఖ్యలు చేయడం సాహు దివాళాకోరుతనాన్ని చాటుతుందని విమర్శించారు.

‘ఎలుక తోలు తీసుకొచ్చి.. ఎన్నేండ్లు ఉతికినా? నలుపు నలుపు గానే ఉంటుంది కానీ.. తెలుపు కాదు’..! అన్నట్టు.. పోలీసులు ‘రౌడీ మేళా’లు ఎన్నిసార్లు పెట్టి వార్నింగులు ఇచ్చినా.? ‘ఈజీ మనీ’ కోసం అలవాటుపడ్డ ఈ ‘రౌడీ షీటర్’లలో ఇసుమంత మార్పు రాదని స్పష్టమైంది. దీనికి చక్కని ఉదాహరణ జగిత్యాల జిల్లాలోని మెట్ పల్లి డీఎస్పీ రాములు 2024 డిసెంబర్ 30 న కోరుట్ల - మెట్ పల్లి పోలీసు స్టేషన్ లలో ఒకే రోజు ‘రౌడీ మేళా’లు నిర్వహించారు. డిసెంబర్ 31న ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని, ఏ చిన్న ఘటన జరిగినా ‘తాట తీస్తా’నని.. సాలిడ్ వార్నింగ్ ఇచ్చారు. కానీ, ఏం లాభం.. పొడవాటి ‘వెంట్రుకలు.. గుబురు గడ్డం.. మెడలో చైన్లు.. చేతికి దండలు.. ఎర్రని బొట్టు.. నోట్లో గుట్కా - పాన్ మసాలా.. వేళ్ల మధ్య కాలుతున్న సిగరెట్టు.. వెంబడి నాలుగైదు బైకులు.. ఓ పది మంది అనుచరగణం.. డామినేటింగ్ వాయిస్.. బూతులతో కూడిన తిట్లు’.. ఈ అర్హతలతో ‘దేఖో మై రౌడీయిజం.. దేఖో మై సెటిల్మెంట్’.. అంటూ కొందరు తమ రాజ్యం నడిపిస్తూ సొసైటీని వణికిస్తున్నారు. ‘తొలుత వినేందుకు తన్నులు.. వినేదాకా బెదిరింపులు.. భయపడితే సెటిల్మెంట్లు.. ఖాతరు చేయకపోతే ఖతంజేసుడు.. ఈ పద్ధతిన ‘రౌడీ షీటర్’ల దినచర్యగా మారింది. ఇదంతా ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలో నిత్యం జరుతున్న వ్యవహారం.

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

# దేఖో మై రౌడీయిజం!



## జగిత్యాల జిల్లాలో ‘చాపకింద నీరులా-రౌడీ షీటర్’ల రాజ్యం?

### పోలీసులే ‘సెటిల్మెంట్‘ల కోసం ‘ఐడీ కార్డులు‘ ఇచ్చినట్టే ఉంటదట!

వాడకట్టు పంచాయితీలు.. భార్యాభర్తల మధ్య తగువులు.. ప్రేమలు.. ఛేజింగులు.. లవ్ మ్యారేజీలు.. విడగొట్టడాలు.. విడాకుల పంచాయితీలు.. రోడ్డు యాక్సిడెంట్లు.. ‘అప్పు-వసూల్లు‘.. పొలాలు.. తోటలు.. ఇండ్లు.. ఆస్తి పంపకాలు.. భూ-కబ్జాలు.. అడ్డు తొలగించుకోవడాలు వంటి ఏ రకమైన ‘పంచాయితీ‘ అయినా? వీరి కనుసన్నల్లోనే జరగాలి.! వీరు లేనిది ఏ పంచాయితీ జరగదని అందరికీ తెలుసు.! ఆఖరికి పోలీసులకు కూడా. మొదట ‘పిటిషన్‘ వచ్చేది పోలీసుల వద్దకే.! అక్కడే ఈ పంచాయతీ ఏ రౌడీ షీటర్ వద్దకు చేరాలో కూడా డిసైడ్ అవుద్దని బయట టాకు.! వారికీ-వీరికీ మధ్య ఏ ‘లోపాయికారీ-ఒప్పందం‘ ఉంటుందో తెలీదు కానీ, వీరి అనుచరులు.. తమ ‘అన్న‘ చెప్పినట్టు ‘పెద్ద సార్ల‘ చెవిన వేసి అందరి జేబులు నిండేలా.. ‘తీర్పు‘ చెప్పేస్తారని చెవులు కొరుక్కుంటారు. ఎక్కడైనా ఇలాంటి పంచాయతీల్లో ఉద్రిక్తతలు చోటు చేసుకుని చేయి దాటితే అప్పుడు మాత్రమే ‘అధికారికంగా‘ ఎంట్రీ ఇస్తారన్న విమర్శలూ ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ఈ ‘రౌడీ షీటర్‘లు తమ వెనుక ‘బడా బడా ప్రజాప్రతినిధుల‘ పుష్కలమైన అండదండలు ఉంటాయని చెప్పడం మేలు జరిగినా? వారి ‘తీర్పు‘కు బలైన వారు మరో ‘రౌడీ షీటర్‘ వద్దకు వెళ్లినప్పుడు ఆ పంచాయతీ ఇద్దరు ‘రౌడీ షీటర్‘ల మధ్య రాజుకుంటుంది. దీంట్లో ఎవరో ఒకరు లేదా అటువైపో-ఇటువైపో ‘రక్త చరిత్ర‘గా మారుతుంది. ఒకానొక దశలో ఏదోక ‘రౌడీ షీటర్‘ హతమైన సందర్భాలూ ఉన్నాయి.!

- జగిత్యాల జిల్లాలో ‘చాపకింద నీరులా-రౌడీ షీటర్’ల రాజ్యం?
- ఛోటా మోట ‘పంచాయితీ’ల నుంచి మొదలుకొని.. బడా ‘భూ-పంచాయితీ’లన్నీ వీరి వద్దకే..!
- వీరికి ‘బడా ప్రజాప్రతినిధుల’ అండదండలు
- పోలీసులు ఎన్ని ‘రౌడీ మేళా’లు నిర్వహించినా వృథాయేనా?
- పోలీసు స్టేషన్ లో కూడా ‘రౌడీ షీటర్-సెటిల్‌మెంట్’ కోసం వస్తే పనులు తొందరగా చేసిపెడతారటని బయట టాక్!
- రౌడీ షీటర్లలో మార్పు రాదన్న దానికి నిదర్శనం 2024 డిసెంబర్ 30 ‘రౌడీ మేళా’ కౌన్సెలింగ్.. 2025 డిసెంబర్ 30 ‘హనీ ట్రాప్’లో రిమాండ్!
- రూ.500 ఐడీ కార్డు తీసుకునే ‘ఇవాళ్టి లోకల్-జర్నలిస్టు’కు ‘పోలీసు రికార్డుల్లోని రౌడీ షీటర్’లకు తేడా లేకుండా పోయిందని ఆరోపణలు

### రౌడీ షీటర్లకు ‘హీరో ఇమేజ్‘.!

అయితే, ఇటీవల కొందరు ‘ఈజీ మనీ‘ సంపాదిద్దామన్న ఆలోచనకు పదునుపెట్టి ‘హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల‘ ముఠాగా అవతారమెత్తి ‘ధనవంతుల పర్స్-నల్ జీవితాలకు ‘నీలి-రంగు’ వేసి, లక్షలు దండుకుంటున్నారు. కారణం వారికి సమాజంలో ‘హీరో ఇమేజ్’ రావడమేనంటున్నారు. పాత నేరస్తులు.. రౌడీ షీటర్లు తిరిగి చురుగ్గా మారుతున్నా, పోలీస్ పెట్రోలింగ్ ఆశించిన స్థాయిలో నిఘా లేకపోవడం కూడా దీనికి కారణమై ఉంటుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఇచ్చే వార్నింగులు.. ఆచరణలో అంత స్ట్రాంగ్ గా లేకపోవడంతోనే పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నట్లు సమాచారం. భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు, ‘హనీ ట్రాప్’ల వంటి దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, గ్రూపు తగాదాల వల్ల సాధారణ ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదు! ఇలాంటి నేర చరిత్ర ఉన్నవారికి కౌన్సెలింగ్ లేకపోవడంతోపాటు రౌడీ షీటర్లను క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మందలించకపోవడం.. పోలీసుల నుంచి ఆశించే చర్యలతో పాటు నిరంతర నిఘా కరువైందని చెప్పుకుంటున్నారు. పాత నేరస్థులు.. రౌడీ షీటర్ల కదలికలపై నిఘా ఉంచడానికి ‘షీ టీమ్స్‘ తరహాలో ‘నిఘా టీం‘ వంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికల సమయం.. వినాయక నిమజ్జనం.. దసరా వేడుకలు.. డిసెంబర్ 31 వంటి ఈవెంట్లలో లేదా ఏదైనా ఉద్రిక్తతలు ఉన్నప్పుడు నేర ప్రవృత్తి గల వ్యక్తులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడంతోనే సంబంధిత అధికారులు సరిపెట్టుకుంటున్నారని పెదవివిరుస్తున్నారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ‘పీడీ యాక్ట్‘ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడంలో కూడా పోలీస్ అధికారయంత్రాంగం పూర్తిగా విఫలమైందని చెప్పుకుంటున్నారు.







### ‘రౌడీ ముఠా‘లను పోషించేది.. రాజకీయులేనా?

ఎలాంటి పరిస్థితుల్లో వారు ‘రౌడీ‘గా గుర్తించబడతారో.? ఇంకెలాంటి పరిస్థితిలో ‘రౌడీ షీటర్‘గా ముద్రవేసుకుంటారో గానీ.. వీరి ప్రాపకం కోసం ‘రాజకీయ నాయకులు.. ప్రజా ప్రతినిధులు‘ తన అవసరాల కోసం పెంచి పోషిస్తున్నరని చాలా సందర్భాల్లో నిరూపితమవుతోంది.! ఇక పోలీసుఅధికారులు ‘ఉద్రిక్తత పరిస్థితుల్లో..‘ తప్ప చాలా సందర్భాల్లో ‘పైనుంచి వచ్చే రాజకీయ ఒత్తిళ్ల‘కు తలొగ్గి పళ్లు కొరుకుతూ తప్పనిసరిగా సహకరిస్తారని కొందరు పేరు చెప్పని పోలీస్ అధికారులు చెబుతున్నారు. వారి అండ చూసుకొని కొందరు.. డబ్బులు ఎరచూపి అధికారులను ‘డమ్మీ‘ చేస్తుంటారని ‘పంచాయతీ‘లను ‘వన్ సైడ్‘ చేస్తామని వీరి మాటల మధ్య తరచూ వినిపించే టాపిక్.!


### పోలీస్ స్టేషన్లలో ‘రౌడీ-జర్నలిస్టు’లిద్దరిదే రాజ్యం!?

ప్రస్తుత సమాజంలో ‘రౌడీ షీటర్’గా ముద్రపడ్డవారి రాజ్యమెంత నడుస్తుందో? వీరి అండ చూసుకొని కొందరు.. వీరి అడుగుజాడల్లో నడుస్తున్న కొందరు.. వీరిని పెంచి పోషిస్తున్న కొందరు ‘ఎర్నలిస్టు’లదే పోలీస్ స్టేషన్లలో రాజ్యం నడిపిస్తున్నారన్న వాదనలూ వినిపిస్తున్నాయి. సొసైటీలో రౌడీ షీటర్ల దౌర్జన్యాలను పత్రికల్లో రాయాల్సిన ‘లోకల్-జర్నలిస్టు’లుగా చెలామణి అవుతున్న కొందరు ‘ఎర్నలిస్టు’లు జేబులో రూ.500కు కొనుక్కున్న ఐడీ కార్డు పెట్టుకుని ‘రౌడీ-జర్నలిస్టు’గా అవతారమెత్తారని ఎక్కడ చూసినా ఇప్పుడిదే చర్చానీయాంశమైంది.! ‘రౌడీ షీటర్’లు బెదిరిస్తే పోలీసులకు లేదా ఆపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం.! కానీ, కొందరు ‘రౌడీ-జర్నలిస్టు’లే.. ‘ఎర్నలిస్ట్’లై.. రౌడీ షీటర్లను పరోక్షంగా పెంచిపోషిస్తున్నారని బయట ప్రచారం జరుగుతోంది. ఈ విషయం పోలీసులకు తెలిసినా.. అవసరమొచ్చినప్పుడు అలాంటి వారి తాట తీసేందుకు పక్కాగా స్క్రిప్ట్ రెడీ చేసుకుని ఉంచుకున్నట్టు తెలియవచ్చింది. చూడాలి.. పెచ్చరిల్లుతున్న ‘దౌర్జన్యాలకు’.. కొత్త పుంతలు తొక్కుతున్న ‘రౌడీ షీటర్’ల పోకడలకు.. అడ్డు తగులుతున్న ‘రాజకీయ ఒత్తిళ్లకు.. ఎలాంటి దీటైన సమాధానం చెబుతారోనని ఫైనల్ గా ‘తమ రక్షకులే మా పోలీసులు’ అనుకుంటున్న అమాయక ప్రజలు ఎప్పటిలాగే ఎదురుచూస్తున్నారు.!!

### రౌడీ షీటర్ల ఖాతాలోకి కొత్తగా ‘హనీ ట్రాప్’!?

అచ్చం అలాంటి తరహాలోనే ఇదో కొత్త తరహా బ్లాక్ మెయిల్ దందాకు శ్రీకారం చుట్టారు. ఒక ఆంటీని ఎరగా వేసి.. ‘శృంగారం’లో మునిగి ఉన్న సమయంలో వారిద్దరి వీడియోలు రికార్డు చేసి.. వాటి ఆధారంగా బ్లాక్ మెయిల్ చేసి..లక్షలు సంపాదించే మార్గాన్ని ఎంచుకున్నారు మెట్ పల్లి కి చెందిన ‘రౌడీ షీటర్’లు. ఈ ‘హనీ ట్రాప్-బ్లాక్ మెయిలర్ల’ ముఠాలో ఉన్న ఏ2గా నమోదైన రౌడీ షీటర్ కోరుట్ల రాజ్ కుమార్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రియ శిష్యుడు అని.. ఏ4గా నమోదైన ఎర్దండి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బట్టు రాజశేఖర్ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రియ శిష్యుడు అని నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. వీరి అండ చూసుకునే వీరింతగా చెలరేగుతున్నారని జనాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రౌడీషీటర్లు మరికొంతమంది కూడా రాజకీయ పలుకుబడి ఉపయోగించుకుని ‘సెటిల్మెంట్లు’ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.రౌడీ షీటర్ లకు రాజకీయ అండ.. రాజకీయ నాయకులకు రౌడీ షీటర్ ల అవసరం ఖచ్చితంగా ఉంటుందని కొందరు పోలీసులే పేర్కొంటున్నారు. వీరిద్దరి మధ్య చాలా సందర్భాల్లో పోలీసులు నలిగిపోతున్నట్టు తెలుస్తోంది. అందుకనే వీరికి ‘ఐడీ కార్డులు’ ఇచ్చినట్టు సైలెంట్ గా ఉండిపోతున్నట్టు తెలుస్తోంది.!

# 'సంగీతా'నికి.. సింతకాయలు రాలయ్!



- కోరుట్ల-ఖాజీపుర-3 అంగన్వాడీ సెంటర్‌లో ఐసీడీఎస్ సీడీపీవో ఆకస్మిక తనిఖీలు
- తనిఖీల్లో వెల్లడైన విస్తుపోయే నిజాలు
- ఆ సెంటర్ టీచర్ కోసం
- సీడీపీవో-సూపర్‌వైజర్‌లు రెండు గంటలపాటు నిరీక్షణ
- సెంటర్ తెరిచి ఉండదు.. పిల్లల జాడలేదు..
- రిజిస్టర్‌ల దిక్కులేదు.. స్టాకేమో కంటికి కనిపించదు
- ఏడాది కాలంగా తెరుచుకోని అంగన్వాడీ సెంటర్
- జియో-మ్యాపింగ్ పుణ్యమాని వెలుగులోకి వచ్చిన భాగోతం
- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు 15 ఏళ్లలో 20 సార్లకి పైగా తనిఖీలు
- ఎన్ని మెమోలిచ్చినా.. ఎంటికెమందం భయపడని 'సంగీతా' మేడం
- అయ్యా.. కలెక్టరయ్యా.. ఇదయ్యా 'ఇంటివద్దే స్టాకు' దాచుకునే ఈవిడగారి బంఢారం




"నిజంగా నిద్ర పోయే వారిని లేపొచ్చు.. నిద్ర నటించే వారిని లేపలేమన్నది.. "ఎంత నిజమో.. కోరుట్ల మున్సిపల్ పరిధిలోని ఖాజీపుర-3 సెంటర్ నిర్వాహకురాలు సంగీత ప్రవర్తనా అలాగే ఉంది.! ఆమె గత 15 ఏళ్ల కాలంలో తక్కువలో తక్కువ గా ఓ 20 సార్లకి పైగా తనిఖీలు నిర్వహించారు.. ఐసీడీఎస్ అధికారులు.వచ్చిన ప్రతీసారి ఆమెకు ఏదోక 'షోకాజ్ నోటీసు'.. శాఖాపరమైన మెమోలు లెక్కలేనన్ని ఇచ్చినా.. ఆమెలో ఇసుమంత కూడా మార్పురాలేదు.ఇప్పుడు కూడా ఏడాది కాలంగా తన 'అంగన్వాడీ సెంటర్'ని తెరవలేదంటే ఆమె బాధ్యతారాహిత్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

## ఏడాది కాలంగా తెరుచుకోని అంగన్వాడీ సెంటర్

ఐసీడీఎస్ సీడీపీవో ఆకస్మిక తనిఖీలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి రావడంతో ఆశ్చర్యపోయారు.రానున్న మున్సిపల్ ఎన్నికల కోసమని 'జియో మ్యాపింగ్' దృష్ట్యా కొంత అంగన్వాడీల నిర్వహణలో భాగంగా కొంత ఆకస్మిక తనిఖీలు నిర్వహించేందుకు మెట్‌పల్లి డివిజన్ ఐసీడీఎస్ సీడీపీవో మణి వచ్చారు. ఆమె దృష్టికి పైఅధికారులకు చెప్పుకోలేని విషయాలు కనిపించడం ఆగ్రహం తెప్పించింది. ఏడాది కాలంగా ఖాజీపుర-3 సెంటర్ తెరవట్లేదని స్థానికులు.. లబ్దిదారులు సీడీపీవోకు ఫిర్యాదు చేశారు. ఆమె వచ్చేసరికి సెంటర్ మూసి ఉంది. పిల్లల జాడ కనిపించలేదు. ఆయా ఉందో లేదో తెలియదు. సెంటర్ నిర్వాహకురాలు సంగీతకు ఫోన్ చేసి మాట్లాడితే వస్తున్న మేడం అని.. నిదానంగా రెండు గంటల తర్వాత సెంటర్ కు చేరుకోవడం విశేషం. ఆ తనిఖీల్లో భాగంగా రిజిస్టర్‌లు లేవు.. ప్రాజెక్టు రిపోర్టులు లేవు.. ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం.. బాలామృతం.. పాలు.. నూనెలు.. పప్పులు.. గుడ్లు..ఏ స్టాకూ కంటికి కనిపించలేదు. దీంతో సీడీపీవో మణి టీచర్ సంగీతపై అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఇదేమని అడిగితే ఆమెకు 'నిర్లక్ష్యంగా సమాధానం' ఇవ్వడం మరింత ఆగ్రహం తెప్పించినట్టయ్యింది. ఎవరో పెద్ద మేడంలు వచ్చారని తెలుసుకున్న స్థానికులు ఒక్కొక్కరు చేరుకుని 'సంగీత మేడం' గురించి ఉన్నది ఉన్నట్లు పూసగుచ్చినట్టు చెప్పడంతో మణి మేడంకి పట్టరాని కోపం కట్టలు తెంచుకుంది.

## ఇంటివద్దనే దించుకుంటున్న.. సర్కారిచ్చే స్టాకు

సెంటర్ కు రెగ్యులర్గా వచ్చే పిల్లలకు.. గర్భిణీలకు.. బాలింతలకు.. ఇచ్చే బియ్యం.. పప్పులు.. నూనెలు..పాలు.. గుడ్లు.. బాలామృతం వంటి స్టాకును కేంద్రంలో నెలనెలా దించుకోవాల్సి ఉంటుంది. కానీ, సంగీత మేడం ఎలాగూ సెంటర్ ఎప్పుడూ మూసే ఉంచుతుంది కాబట్టి..ఆ స్టాకును తన 'ఇంటివద్ద' దించుకుంటుంది. ఎవరైనా ఆమె ఇంటి అడ్రస్ తెలుసుకుని వెళితే.. వచ్చిన వారికి పాలు, గుడ్లు ఇచ్చి మేనేజ్ చేసుకుంటుందని సీడీపీవో దృష్టికి వచ్చింది. మిగిలిన స్టాకు ఏమై ఉంటుందన్నది 'అంతు చిక్కని ప్రశ్న'గా మారింది.

## సీతక్కా.. మీ బిర్యానీ ఏదీ?

నిజానికి ఈ స్టాకుతో పిల్లలకు.. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పినట్టు బిర్యానీ చేయించి పెట్టాలి. గుడ్లు ఉడకబెట్టి తినిపించాలి. ఇక మహిళలకు భోజనం పెట్టాలి. గర్భిణీలకు పాలు-గుడ్లు అందించాలి. బాలింతలకు బాలామృతం అందించాలి. కానీ, సంగీతా మేడం అసలు సెంటరే తెరువదాయె.. గుడ్లు ఉడకబెట్టుడెక్కడిదీ.? ఇక పిల్లల జాడ ఏముంటుంది.? పోనీ..ఆ 'దొంగ లెక్కలైనా' చెబుదామంటే.? రిజిస్టర్‌లను మెయింటైన్ చేయడమే దిక్కులేదాయె.! ఇక ప్రభుత్వం నిర్వహిస్తోన్న 'జియో మ్యాపింగ్' నిర్వహణ ఎలా చేస్తుందని సూపర్‌వైజర్ అనిత.. సీడీపీవో మణెమ్మ తలలుపట్టుకున్నారు. ఏం చేయమంటావ్ చెప్పు సంగీతాంటే.. మీ ఇష్టం మేడం అని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం మండుతున్న మంటపై మరింత పెట్రోల్ పోసినట్టైంది.

## పిల్లికి ఎలుక సాక్ష్యం అన్నట్టు..

గవర్నమెంట్ ఇచ్చిన సర్కార్ సామగ్రి ఏది సంగీతాంటే.. ఉలుకూ-పలుకూ లేకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయింది. బియ్యం.. పప్పులు.. నూనెలు తీసుకుని రాపో అంటే.. మరో రెండు గంటల తర్వాత రేషన్ బియ్యం.. కొన్ని పప్పు ప్యాకెట్‌లు తెచ్చి సీడీపీవో మణికి అందించడం విశేషం. ఇదిలా ఉండగా.. 'పిల్లికి ఎలుక సాక్ష్యం' అన్నట్టు ఈమెనే పెద్ద దొంగ.. ఈమెకు వత్తాసుగా.. ఐబి రోడ్ -3 సెంటర్ టీచర్ భాగ్య 'కాపాడేద్దామని' తన సెంటర్ వదిలేసి రావడం దారుణం. తన సెంటర్ నిర్వహణ సక్కగా నడుపుకోలేని.. ఈ టీచర్ ఇంకా తగుదునమ్మని ఎగేసుకుని వచ్చి నీతులు చెప్పడం ఏదైతో ఉందో ఇక సిడిపిఓకే తెలియాలి? అలా ఎలా వదిలేసి వస్తుందో? ఎందుకంటే ఈ ఘనత వహించిన 'భాగ్య మేడం'ని ఎవరైనా నిలదీసినా? ప్రశ్నించినా? వారు లబ్దిదారులైనా? తోటి అంగన్వాడీ కార్యకర్తలైనా? తన పై అధికారులైనా? ఆఖరికి వాళ్లు 'విలేకరు'లైనా సరే క్వశ్చన్ చేస్తే మేడంకి 'మా-చెడ్డ కోపం' వచ్చేస్తది.! ఎంతలా అంటే? పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాని రివర్స్ బెదిరించేంతన్నట్టు.! ఎందుకంటే




కొందరు అంగన్వాడీ కార్యకర్తలు ఆడింది ఆటగా పాడింది పాటగా.. చూస్తూ.. వింటూ అన్నీ మూసుకోవాలె.! లేదా.. బట్టగాల్సి మీదేసి బద్నాం చేసి.. ఉల్టా పల్టా తిప్పేసేంత ఘనాపాటీలంట మరి.!

## పాపం.! సీడీపీవోకు ఎంత కర్మ వచ్చిపడాయె.!?

తంతె లేవనోళ్లు.. గోకితె లేస్తరాన్నట్టు? సంగీత మేడం విషయంపై ఆగ్రహించిన పైఅధికారులెందరో.. లెక్కలేనన్ని సార్లు మెమోలు ఇచ్చినా? చలనం లేని ఆమెపై మళ్లీ ఈసారి కూడా ఇంకో మెమో ఇస్తే ఏమౌతుంది? ఏం కాదు? పిల్లల జాడ.. ఆయా జాడా? గవర్నమెంట్ పంపిస్తున్న సరుకు జాడ.. మెయింటైన్ చేయాల్సిన రిజిస్టర్‌ల జాడ కనిపించనట్టే.. ఇదివరకిచ్చిన మెమోల్లాగే.. ఇప్పుడిచ్చే మెమో సంగతీ అంతే.. గాయబ్.! 'సంగీతా'నికి సింతకాయలు రాల్తయా? యాడన్న.! వచ్చే సోమవారం చూసుకుందాం.. ఇవాళ్టికిక వదిలేయండి.. మీరు ఇప్పుడు వెళ్లండి.. ప్లీజ్.! అంటూ.. ఆమెపై కఠిన చర్యలు తీసుకునే పవర్ ఉన్నా.. టీచర్ తరపున తాను 'లబ్దిదారులకు' చేతులెత్తి 'దండంబెట్టిన' వైనం చర్చానీయాంశమైంది.! సరే.! వచ్చే సోమవారం ఈ ఐసిడిఎస్ అధికారులు ఏం చర్యలు తీసుకుంటారు? 'వెరీ డిసిప్లిన్ బాస్'గా గుర్తింపబడ్డ కలెక్టరయ్య ఎసుంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.!!









# వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్

## వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్

**న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన**

**రిషబ్ పంత్‌కు బీసీసీఐ మరోసారి అవకాశం**

**పర్యటనలో మూడు వన్డేలు ఆడనున్న భారత్**

**మొదటి వన్డే జనవరి 11న వడోదరలో ప్రారంభం**

న్యూజిలాండ్‌తో త్వరలో జరిగే వన్డే సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ 15 మందితో కూడిన జట్టును అధికారికంగా ప్రకటించింది. వన్డే సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్ కాగా.. శ్రేయస్ అయ్యర్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా వికెట్ కీపర్ రిషబ్ పంత్‌కు కూడా బీసీసీఐ అవకాశం ఇచ్చింది.అయితే వన్డే సిరీస్‌కు శ్రేయస్ అయ్యర్ ఎంపికైనా.. బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే అతడు తుది జట్టులో ఉండి మ్యాచ్‌లు ఆడతాడు. అలాగే, హార్దిక్ పాండ్యా ఒక మ్యాచ్‌లో పది ఓవర్లు బౌలింగ్ చేయడానికి బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఇంకా అనుమతి పొందలేదు. ఐసీసీ మెన్స్ టీ20 ప్రపంచకప్ ఉండటంతో అతడిపై పడే భారాన్ని కంట్రోల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ జట్టులో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పేర్లు లేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే హార్దిక్‌ను ఎందుకు ఎంపిక చేయలేదనే విషయంపై బీసీసీఐ స్పష్టతనిచ్చింది. పాండ్యాను వన్డే సిరీస్‌కు దూరం పెట్టడం వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయన 'వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్' అని బీసీసీఐ తెలిపింది. ఒక వన్డే మ్యాచ్‌లో హార్దిక్ వరుసగా 10 ఓవర్లు బౌలింగ్ చేసేంత ఫిట్‌నెస్‌తో ప్రస్తుతం లేరని, వైద్య బృందం ఆయనకు పూర్తి స్థాయిలో బౌలింగ్ చేయడానికి అనుమతి ఇవ్వలేదని సమాచారం. 2026లో జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, హార్దిక్ కీలక ఆటగాడు కాబట్టి ఆయనపై ఒత్తిడి పడకుండా విశ్రాంతిని ఇచ్చారు. బుమ్రా విషయంలో కూడా ఇదే వ్యూహాన్ని అనుసరించారు. వెన్ను గాయం కారణంగా గత కొంతకాలంగా ఆటకు దూరమైన శ్రేయస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వచ్చారు. అంతేకాకుండా ఆయనకు వైస్ కెప్టెన్ బాధ్యతలను కూడా అప్పగించారు. అయితే ఆయన ఆడటం అనేది ఫిట్‌నెస్ రిపోర్టుపై ఆధారపడి ఉంటుంది.సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఈ వన్డే సిరీస్‌లో భాగమయ్యారు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీని మరోసారి సెలక్టర్లు పక్కన పెట్టారు. అలాగే దక్షిణాఫ్రికాపై సెంచరీ చేసిన రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా చోటు దక్కలేదు. భారత్‌లో న్యూజిలాండ్ పర్యటనలో భాగంగా మూడు వన్డేలు జరుగుతాయి. మొదటి వన్డే జనవరి 11 (ఆదివారం)న వడోదరలో జరుగుతుంది. రెండో వన్డే జనవరి 14న (బుధవారం)




రాజ్‌కోట్‌లో, మూడో వన్డే జనవరి 18 (ఆదివారం)న ఇండోర్‌లో జరగనుంది. ఇక టీ20 ప్రపంచకప్ 2026 కోసం ఎంపిక చేసిన జట్టే.. న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడనుంది.

**భారత జట్టు ఇదే..**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ.



# శతక్కొట్టిన హార్దిక్ పాండ్యా..

**విదర్భతో మ్యాచ్‌లో 68 బంతుల్లో సెంచరీ**

**విజయ్ హజారే ట్రోఫీలో దుమ్ములేపుతున్న పాండ్యా..**

విజయ్ హజారే ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా దుమ్ములేపుతున్నాడు. బరోడా తరుపున బరిలోకి దిగిన పాండ్యా విదర్భతో మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు. కేవలం 68 బంతుల్లో అతడు సెంచరీ మార్క్‌ను చేరుకున్నాడు.రాజ్‌కోట్ వేదికగా బరోడా, విదర్భ జట్లు శనివారం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన బరోడా జట్టు.. మొదట బ్యాటింగ్‌కు దిగింది. విదర్భ బౌలర్ల ధాటికి 71 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అమిత్ పాసీ (0), నిత్యా పాండే (15), ప్రియాన్షు మొలియా (16), అతిత్ షేత్ (21), జితేశ్ శర్మ (9)లు విఫలం అయ్యారు. ఈ దశలో ఏడో స్థానంలో హార్దిక్ పాండ్య (133; 92 బంతుల్లో 8 ఫోర్లు, 11 సిక్సర్లు) బ్యాటింగ్‌కు వచ్చాడు. తన సోదరుడు, కెప్టెన్ కృనాల్ పాండ్యా (23) పాండ్యాతో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యతను భుజాన వేసుకున్నాడు. ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో 44 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకున్నాడు. ఆ తరువాత వేగం పెంచిన పాండ్యా మరో 24 బంతుల్లోనే మూడు అంకెల స్కోరు చేరుకోవడం గమనార్హం. కాగా.. లిస్ట్ ఏ క్రికెట్‌లో హార్దిక్‌కు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. భారత్ తరుపున 94 వన్డేలు ఆడిన పాండ్యా వీటితో కలిపి 119 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడాడు. 2020లో కాన్‌బెర్రాలో ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లో 92 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటి వరకు అదే అతడికి అత్యధిక స్కోరు కాగా.. తాజా మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు.ఈ మ్యాచ్‌లో హార్దిక్ ఏడో నెంబర్లో బ్యాటింగ్‌కు వచ్చాడు. అతడు క్రీజులోకి వచ్చే సమయానికి బరోడా జట్టు 71 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితిలో హార్దిక్ నెమ్మదిగానే ఆడాడు. తొలుత నెమ్మదిగా ఆడినా ఆ తర్వాత పాండ్య గేరు మార్చాడు. ఒక దశలో 62 బంతుల్లో అతడు చేసింది 66 పరుగులే. కానీ, పార్థ్ రేఖడే వేసిన 38వ ఓవర్‌లో హార్దిక్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ ఓవర్లో అతడు వరుసగా ఐదు సిక్స్‌లు, ఒక ఫోర్ (6, 6, 6, 6, 6, 4) బాదేశాడు. ఏకంగా 34 పరుగులు వచ్చాయి. దీంతో ఇదే ఓవర్లో హార్దిక్ సెంచరీ కంప్లీట్ అయ్యింది. అలా ఆ ఓవర్‌కు ముందు 62 బంతుల్లో 66 పరుగులు చేసిన పాండ్య తదుపరి 6 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. కాగా, లిస్ట్ ఏ క్రికెట్‌లో హార్దిక్‌కు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం.

# సంజూ శాంసన్ అద్భుతమైన సెంచరీ



కేరళ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ మరోసారి తన బ్యాట్‌తో గర్జించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్‌లో తాను ఆడిన మొదటి మ్యాచ్‌లోనే అద్భుతమైన సెంచరీతో కదం తొక్కాడు. న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం టీమిండియాను ఎంపిక చేస్తున్న తరుణంలో, సంజూ చేసిన ఈ సెంచరీ ఇప్పుడు సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. జార్ఖండ్‌తో జరిగిన ఈ హై-స్కోరింగ్ మ్యాచ్‌లో సంజూ క్లాస్ ఇన్నింగ్స్ ఫ్యాన్స్‌కు కనువిందు చేసింది. అహ్మదాబాద్ వేదికగా జార్ఖండ్‌తో జరిగిన ఐదో రౌండ్ పోరులో సంజూ శాంసన్ తన విశ్వరూపాన్ని చూపించాడు. జార్ఖండ్ నిర్దేశించిన 312 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కేరళ ఓపెనర్ రోహన్ కున్నుమ్మల్ (124) తో కలిసి సంజూ ఇన్నింగ్స్‌ను పరిగెత్తించాడు. వీరిద్దరూ కలిసి మొదటి వికెట్‌కు ఏకంగా 212 పరుగుల రికార్డ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. సంజూ కేవలం 90 బంతుల్లోనే తన సెంచరీ మార్కును అందుకున్నాడు. మొత్తం 95 బంతులు ఆడిన సంజూ, 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 101 పరుగులు చేసి టీమ్ ఇండియా సెలక్టర్లకు గట్టి సంకేతాలు పంపాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ జట్టులో కుమార్ కుశాగ్ర విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 137 బంతుల్లో 7 సిక్సర్లు, 8 ఫోర్లతో 143 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. జార్ఖండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో నిరాశపరిచినప్పటికీ, కుశాగ్ర, అనుకూల్ రాయ్ (72) పుణ్యమా అని ఆ జట్టు 311 పరుగులు చేసింది. అయితే, ఇంత పెద్ద టార్గెట్‌ను కూడా సంజూ, రోహన్ జంట చాలా సులువుగా మార్చేశారు. రోహన్ కేవలం 78 బంతుల్లోనే 11 సిక్సర్లతో 124 పరుగులు చేయడం విశేషం. సంజూ శాంసన్ ఇప్పటివరకు భారత్ తరపున 16 వన్డేలు ఆడి 510 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గమనించదగ్గ విషయం ఏంటంటే.. వన్డేల్లో సంజూ స్ట్రైక్ రేట్ దాదాపు 100గా ఉంది. 2023 డిసెంబర్‌లో చివరిసారిగా వన్డే ఆడిన సంజూ, ఆ తర్వాత టీ20ల్లో మూడు సెంచరీలు బాది భీభత్సమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా సెంచరీ సాధించడంతో, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్‌లతో పాటు మూడో వికెట్ కీపర్‌గా సంజూ పేరును సెలక్టర్లు పరిశీలించాల్సి ఉంటుంది. జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే జట్టును ప్రకటించనుంది. సాధారణంగా వన్డేల్లో పంత్, రాహుల్‌లకే మొదటి ప్రాధాన్యత ఉంటుంది. కానీ, సంజూ ప్రస్తుతం ఉన్న ఫామ్ చూస్తుంటే అతడిని పక్కన పెట్టడం సెలక్టర్లకు తలకు మించిన భారమే. పైగా టాప్ ఆర్డర్‌లో ఎవరైనా సీనియర్లు విశ్రాంతి తీసుకుంటే, సంజూను ఒక స్పెషలిస్ట్ బ్యాటర్‌గానైనా జట్టులోకి తీసుకోవాలని అభిమానులు డిమాండ్ చేస్తున్నారు.

# బంగ్లా ఆటగాడిని రిలీజ్ చేయండి'

## కేకేఆర్‌కు బీసీసీఐ ఆదేశం




ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలంలో బంగ్లాదేశ్ ఫాస్ట్‌బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ దక్కించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ముస్తాఫిజుర్‌ను తమ జట్టు నుంచి రిలీజ్ చేయాలని కేకేఆర్‌ను ఆదేశించింది. ఒకవేళ వారు ప్రత్యామ్నాయంగా మరొక ప్లేయర్‌ను కోరితే దానికి కూడా అనుమతిస్తుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తాజా పరిణామాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ నిర్ణయాన్ని బీజేపీ నేత సంగీత్ సింగ్ సోమ్ స్వాగతించారు. భారతదేశంలోని 100 కోట్ల మంది సనాతనుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ తీసుకున్న నిర్ణయానికి ధన్యవాదాలని తెలిపారు. 100 కోట్ల మంది భావోద్వేగాలను తేలికగా తీసుకోలేమని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న హిందువుల విజయమని అన్నారు. సనాతనుల మనోభావాలకు విరుద్ధంగా వెళ్లకూడదని ఎస్ఆర్‌కే అర్థం చేసుకున్నారని అన్నారు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రికార్డు ధర రూ.9.2 కోట్లకు ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ దక్కించుకుంది. రెహమాన్ 2016లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. 60 మ్యాచ్‌లాడి 65 వికెట్లు తీశాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లను తీసుకోవడంపై విమర్శలు మొదలయ్యాయి. ఈ విషయంపై గురువారం బీసీసీఐ వర్గాలు స్పందించినట్లు వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ ఆటగాళ్లను ఐపీఎల్‌లో ఆడకుండా నిరోధించడంపై తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గనిర్దేశకాలు రాలేదని పేర్కొన్నాయి. ఇది తమ చేతుల్లో లేని వ్యవహారమని, దీనిపై ఇంతకుమించి మాట్లాడటానికి ఏమీ లేదని వెల్లడించాయి. తాజాగా జట్టు నుంచి రిలీజ్ చేయాలని ఆదేశించింది. దీంతో కేకేఆర్ ముస్తాఫిజుర్ స్థానంలో సరైన ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు ఈ వివాదల వేళ తమ జట్టు ఆడే సిరీస్‌లపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) కీలక ప్రకటన చేసింది. అందులో భారత్‌తో షెడ్యూల్‌ను కూడా ఉంది. భారతతో ఆగస్టు-సెప్టెంబరు మధ్య మూడు వన్డేలు, మూడు టీ20 సిరీస్‌లు ఆడనున్నట్లు పేర్కొంది. గత ఏడాది రెండు జట్ల మధ్య సిరీస్‌లు జరగాల్సి ఉండగా, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ ఆగస్టు టూర్‌తో అది భర్తీ కానుందని బీసీబీ ప్రకటించింది. మరోవైపు ముస్తాఫిజుర్‌ను కేకేఆర్ తీసుకోవడంపై తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ముఖ్యంగా బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ ఎంపికపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా కేకేఆర్ సహ యజమాని షారుక్ ఖాన్‌పై ఆధ్యాత్మిక గురువు దేవకీనందన్ ఠాకూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు హత్యలు, దాడులకు గురవుతున్న పరిస్థితుల్లో అక్కడి ఆటగాడిని జట్టులోకి తీసుకోవడం అమానుషమని అన్నారు. షారుక్ ఖాన్ దేశానికి క్షమాపణ చెప్పాలని ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ చీఫ్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇలియాసి డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలను ఖండిస్తూ ప్రకటన చేయాలని, ముస్తాఫిజుర్‌ను జట్టు నుంచి తొలగించాలని ఆయన కోరారు. శివసేన నేత సంజయ్ నిరుపమ్ కూడా షారుక్ ఖాన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. దేశమంతా బంగ్లాదేశ్‌పై ఆగ్రహంగా ఉందని, ఇలాంటి సమయంలో బంగ్లాదేశీ ఆటగాడు జట్టులో ఉంటే, అది షారుక్ ఖాన్‌కే ప్రమాదంగా మారొచ్చని అన్నారు. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత సుప్రియా శ్రీనేత్ స్పందించారు. 'ముందుగా బంగ్లాదేశీ ఆటగాళ్లను ఐపీఎల్ వేలంలోకి ఎవరు అనుమతించారు? దీనికి బీసీసీఐ, ఐసీసీ సమాధానం చెప్పాలి. ఐసీసీ చీఫ్ దీనిపై స్పష్టత ఇవ్వాలి' అని డిమాండ్ చేశారు.

# ఐదు మ్యాచ్‌ల్లో నాలుగు సెంచరీలు

**రికార్డులు తిరగరాస్తున్న పడిక్కల్**

**విజయ్ హజారే ట్రోఫీలో అద్భుత సెంచరీ**



టీమిండియా తలుపు తడుతున్న మరో యువ కెరటం దేవదత్ పడిక్కల్. ప్రస్తుత విజయ్ హజారే ట్రోఫీ 2025-26 సీజన్‌లో పడిక్కల్ తన బ్యాట్‌తో పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. శనివారం త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో పడిక్కల్ మరో అద్భుతమైన సెంచరీ బాదాడు. కేవలం ఐదు మ్యాచ్‌ల్లోనే ఇది ఆయనకు నాలుగో సెంచరీ కావడం విశేషం. ఈ అసాధారణ ఫామ్ చూస్తుంటే, త్వరలో జరగబోయే న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో పడిక్కల్‌కు చోటు ఖాయమనిపిస్తోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో త్రిపురతో జరిగిన ఐదో రౌండ్ మ్యాచ్‌లో కర్ణాటక ఓపెనర్ దేవదత్ పడిక్కల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. మొదట బ్యాటింగ్ చేసిన కర్ణాటక జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (5), కరుణ్ నాయర్ (0) ఒకే ఓవర్లో అవుట్ కావడంతో జట్టు కష్టాల్లో పడింది. అయితే పడిక్కల్ ఏమాత్రం తొందరపడకుండా స్మరణ్ రవిచంద్రన్ (70) తో కలిసి మూడో వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 120 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 108 పరుగులు చేసి జట్టు 332 పరుగుల భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ సీజన్‌లో పడిక్కల్ ఫామ్ చూస్తుంటే బౌలర్లు గజగజ వణికిపోతున్నారు. టోర్నీలో ఆయన జార్ఖండ్‌పై 147 పరుగులు, కేరళపై 124 పరుగులు, పుదుచ్చేరిపై 113 పరుగులు, తాజాగా త్రిపురపై 108 పరుగులు. కేవలం తమిళనాడుపై మాత్రమే 22 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఒకే టోర్నమెంట్‌లో వరుసగా సెంచరీలు బాదుతూ విరాట్ కోహ్లీ, పృథ్వీ షా వంటి ఆటగాళ్ల రికార్డుల సరసన చేరుతున్నాడు. పడిక్కల్ క్లాసిక్ బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే ప్రత్యర్థి జట్టుకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. దేవదత్ పడిక్కల్ కేవలం ఈ టోర్నీలోనే కాదు, ఓవరాల్‌గా లిస్ట్-ఏ (వన్డే ఫార్మాట్) క్రికెట్‌లో భీభత్సమైన రికార్డు కలిగి ఉన్నాడు. ఇప్పటివరకు ఆడిన 37 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 13 సెంచరీలు, 12 హాఫ్ సెంచరీలు బాదాడు. అంటే ఆడిన ప్రతి మూడు ఇన్నింగ్స్‌ల్లో ఒక సెంచరీ చేస్తున్నాడన్నమాట. ఆయన బ్యాటింగ్ సగటు 80 కంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇంతటి కన్సిస్టెన్సీ ఏ ఇతర యువ ఆటగాడిలోనూ కనిపించడం లేదు. అందుకే ఆయనను టీమ్ ఇండియాలో చేర్చుకోవాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. జనవరి 11 నుంచి భారత్, న్యూజిలాండ్ మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. దీనికోసం బీసీసీఐ సెలక్టర్లు త్వరలోనే జట్టును ప్రకటించబోతున్నారు. వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అనారోగ్యం, ఇతర సీనియర్ల విశ్రాంతి వంటి కారణాల వల్ల పడిక్కల్‌కు ఓపెనర్‌గా లేదా మూడో నంబర్‌లో అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ఈ కుర్రాడికి ఇప్పుడు అవకాశం ఇవ్వకపోతే అన్యాయం చేసినట్టే అని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

నేటి సాక్షి
కరీంనగర్ | ఆదివారం 4 జనవరి 2026

# మన శంకరవరప్రసాద్ గారు కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.



# గ్లామర్‌తో కట్టిపడేస్తున్న కేతికా శర్మ..

ఈ మధ్యకాలంలో కాస్త సమయం దొరికితే చాలు హీరోయిన్స్ వెకేషన్ కి వెళ్తున్నారు. కొంతమంది ఫ్యామిలీతో వెళ్తే మరికొంతమంది సింగిల్ గా వెళ్లి తమ సమయాన్ని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఇంకొంతమంది ఫ్రెండ్స్ తో వెళ్తూ అక్కడి వీధులు చుట్టేస్తూ మరింత ఆనందాన్ని పొందుతున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు చాలామంది షిప్ ప్రయాణం చేస్తూ అక్కడే తమ అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో బ్యూటీ కూడా షిప్ లో ప్రయాణిస్తూ తన అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను ఉక్కిరిబిక్కిరి చేసింది. తన అందాలతో కుర్రాళ్లకు గాలం వేస్తూ చెమటలు పట్టించింది. ఆమె ఎవరో కాదు ప్రముఖ బ్యూటీ కేతిక శర్మ. తాజాగా వెకేషన్ కి వెళ్ళిన ఈమె సముద్ర యానం చేస్తూ షిప్ నుండి కొన్ని ఫోటోలను ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకుంది. అందులో ఈమె షేర్ చేసిన ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అమ్మడి అందాలకు ఫిదా అవుతున్నారు. చాలా రోజుల తర్వాత కేతిక శర్మ మంచి గ్లామర్ ట్రీట్ ఇచ్చిందని కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం కేతిక శర్మ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తున్నాయి. చాలా రోజుల తర్వాత కేతిక ఇలా అందాలు ఆరబోయడంతో కామెంట్ బాక్స్ లో అభిమానులు ఫైర్ ఎమోజీలతో నింపేస్తున్నారు. 1995 డిసెంబర్ 24న ఇండియాలోని న్యూఢిల్లీలో జన్మించిన ఈమె చదువు పూర్తి అయిన తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ డబ్స్ మాష్ వీడియోల ద్వారా సోషల్ మీడియాలో భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ వీడియోలతోనే దర్శకుల కంట్లో పడి కెరియర్ ను మొదలుపెట్టింది .తొలిసారి 2021లో పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ పూరీ హీరోగా నటించిన రొమాంటిక్ అనే సినిమాలో హీరోయిన్గా అవకాశం దక్కించుకొని.. నటన రంగ ప్రవేశం చేసింది. ఈమె నటనపై విమర్శకులు ప్రశంసలు కురిపించడమే కాకుండా ఆశాజనకంగా నటించింది అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.




# రజనీతో కమల్ మూవీ

## డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

# చైతన్యరావు దిల్ దియా మూవీ పోస్టర్ విడుదల




కీడా కోలా, ఘాటి సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో చైతన్య రావు ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఆయన కథానాయకుడిగా దర్శకుడు కె. క్రాంతి మాధవ్ కాంబినేషన్‌లో ఒక నూతన చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు 'దిల్ దియా' అనే టైటిల్‌ను ఖరారు చేయగా, 'ఏ నేక్డ్ ట్రూత్' అనేది ట్యాగ్ లైన్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చైతన్య సోఫాలో నగ్నంగా కూర్చోవడం చాలా విభిన్నంగా అనిపిస్తుంది. ఈ సినిమా థీమ్‌ను ప్రతిబింబించేలా ఫస్ట్ లుక్ ఉండటంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చైతన్య రావు ఈ సినిమాలో గత చిత్రాల కంటే భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటం విశేషం. శ్రియాస్ చిత్రాస్, ఎ.పూర్ణ నాయుడు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై పూర్ణ నాయుడు ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. క్రాంతి మాధవ్ మార్క్ ఎమోషన్స్, చైతన్య రావు నటన ఈ సినిమాకు ప్రధాన బలం కానున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ మరియు విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది.





# గందరగోళంలోకి నెట్టేసిన శ్రద్ధా

'సాహో' చిత్రంతో తెలుగు వారికి సుపరిచితమైన నటి శ్రద్ధా కపూర్. తనదైన అందం, నట ప్రతిభతో యువహృదయాలను గెలుచుకున్న ఈ బ్యూటీని ఆరాధించని బోయ్స్ లేరంటే అతిశయోక్తి కాదు. శ్రద్ధా ఇటీవల స్త్రీ2 లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. హారర్ సినిమాలో శ్రద్ధా నటనకు మంచి మార్కులే పడ్డాయి. తదుపరి క్రిష్ 4లోను శ్రద్ధా కపూర్ నటించనుంది. ఇక శ్రద్ధా నిరంతర ఇన్ స్టా పోస్టులు ఇంటర్నెట్ లో హాట్ టాపిగ్గా మారుతున్నాయి. ఈ భామ తాజాగా పింక్ ఫ్రాక్ ధరించిన ఓ అందమైన ఫోటోగ్రాఫ్ ని షేర్ చేసి, దాంతో పాటే ఒక కొటేషన్ కూడా ఇచ్చింది. "గులాబ్ అంటే గులాబీ, గులాబీలు ఎరుపు, ఎరుపు అంటే లాల్, కానీ గులాబీ అంటే పింక్? సరైన గందరగోళం" అని ఒక కవితను రాసింది. అయితే ఈ కవిత్వం పాఠకుల్ని తీవ్ర గందరగోళంలోకి నెట్టింది. శ్రద్ధాను సోషల్ మీడియాల్లో అనుసరిస్తున్న లక్షలాది మంది కన్ఫ్యూజన్ లోకి వెళ్లిపోయారు. ఈ రంగు-పద విరుద్ధతను హైలైట్ చేసిన విధానం ఆకర్షణీయంగా ఉన్నా, శ్రద్ధా లోతైన పరిభాషను అర్థం చేసుకోవడం కుర్రాళ్ల వల్ల కాలేదు. 'గులాబ్' అనే పువ్వుకు మూలం రోజ్. చాలా గులాబీలు ఎరుపు రంగులో ఉంటాయి... అని కూడా ఇందులో వివరంగా ఉంది. అయితే శ్రద్ధా విసిరిన పజిల్‌ను పూరించడానికి ప్రయత్నించిన అభిమానులు ఇంకా కన్ఫ్యూజన్ లోనే ఉన్నారు. శ్రద్ధా 9.3 కోట్ల మంది ఫాలోవర్లతో భారతీయ చిత్రపరిశ్రమలో క్రేజీ హీరోయిన్ గా వెలిగిపోతోంది. ఈ పోస్ట్ చేసిన మొదటి 60 నిమిషాల్లోనే 10,000 కంటే ఎక్కువ కామెంట్లు వినిపించాయి. ఈ పోస్ట్‌కి సోషల్ మీడియాల్లో ఫ్యాన్స్ ఛమత్కారంగా స్పందించారు. శ్రద్ధ మాత్రమే భాషా సంక్షోభాన్ని ఇంత సౌందర్యంగా కనిపించేలా చేయగలదు! అని ఒకరు రాసారు. చాలామంది ఆమె 'స్త్రీ' వ్యక్తిత్వాన్ని ప్రస్తావించారు. గులాబీ-గులాబీ తర్కం కంటే ఓ 'స్త్రీ' రహస్యాన్ని కనుగొనడం సులభం అని కొందరు సరదాగా వ్యాఖ్యానించారు. మొత్తానికి శ్రద్ధా ఫజిల్ తాలూకా గందరగోళం నుంచి బయటపడటం ఎవరి వల్లా కాలేదు!

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# వార్డు మెంబర్లకు నేడు సన్మానం

**మరికల్ ముదిరాజ్ మండలం సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ**



**నేటి సాక్షి, నారాయణపేట( ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధి లోని వివిధ గ్రామాలలో స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచులకు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని మరికల్ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఇట్టి సమావేశం మరికల్ మండల కేంద్రంలోని నంది ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు సురిటి చంద్రశేఖర్, పెంట మీది నర్సింలు, కురుమన్న, పటేల్ శ్రీనివాసులు, గాదం మల్లేష్, పెంట మీద సత్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద శనివారం నాడు కందుల కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం జరిగింది. ఇట్టి ఈ కార్యక్రమం లో ఆఫీసియల్ పెర్సెంట్ ఇన్ ఛార్జ్ లావణ్య, ఏమ్మెల్యే వక్తిగత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, ధన్వాడ ఏవో సైమన్, విండో మాజీ ఆధ్యక్షులు వై. వెంకట్రాంరెడ్డి, దన్వాడ గ్రామ సర్పంచ్ జ్యోతి పంది రాంచశీద్రయ్య, నిరంజన్ రెడ్డి, రైతులు విండో సెక్రటరీ కె. వెంకట్రాములు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జయంతి వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గోటూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే గారి ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ యువకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండస్వామి గిరి ప్రదక్షిణ



**నేటి సాక్షి - మెట్ పల్లి**మండలం జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు "గోవిందా గోవిందా" అనే నామస్మరణతో పాటు భజనలు, కీర్తనలు చేస్తూ కొండస్వామి గిరి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రశాంతంగా, శాంతియుతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ తెలిపారు. భక్తులు కొండస్వామి ఆశీస్సులు పొందడంతో కార్యక్రమం విజయవంతమైందని పేర్కొన్నారు.

# ఉత్సవ విగ్రహంలా మారిన పంచాయతీ ట్రాక్టర్

- ఉలుకూ పలుకు లేని మండల అధికారులు
- బయటి ట్రాక్టర్లతో చెత్త తొలగింపు....!?



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలకు గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనుల కోసం చెత్త తొలగించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ లకు ప్రభుత్వ ఆధ్వర్యంలో పలు కంపెనీల ద్వారా ట్రాక్టర్లను ఎంపిక చేసి పంపిణీ చేయడం జరిగింది. మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామానికి చెత్త తొలగించేందుకు ట్రాక్టర్ను మంజూరు చేసిన రెండు మూడు నెలలు మాత్రమే గ్రామంలో చెత్తను తొలగించేందుకు వాడుకోవడం జరిగిందని గ్రామ సిబ్బందితోపాటు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గత ప్రభుత్వ హయంలో కొందరు రాజకీయ నాయకులు పనుల పర్సంటేజ్ కోసం గుర్తింపు లేని టాక్టర్లను గ్రామానికి తీసుకురావడం జరిగిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం జిన్నారం గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అలుపు లేకుండా పలుకు లేకుండా చెడిపోయిందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గతంలో మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు గ్రామ గ్రామ పంచాయతీలకు మంజూరు చేసిన ట్రాక్టర్ల పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిన్నారం గ్రామంలో ప్రస్తుతం చెడిపోయి ఉన్న ట్రాక్టర్ పై అధికారులు స్పందించాలన్నారు. జిన్నారం గ్రామంలో ప్రస్తుతం చెత్త తొలగింపు కార్యక్రమంలో ఇతర ట్రాక్టర్లను వాడుకోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జిన్నారం గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ను మంజూరు చేయాలని గ్రామస్తులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

# సాయివర్మకు ఎమ్మెల్యే అభినందనలు



**నేటి సాక్షి - జగిత్యాల టౌన్:** వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన యువకుడు మని సాయి వర్మను జగిత్యాల ఎమ్మెల్యే,డా సంజయ్ కుమార్ శనివారం అభినందించారు. నమిలిగుండు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగపల్లి మల్లేశం-భాగ్య దంపతుల కుమారుడైన మని సాయి వర్మ కాలేజీలో బీటెక్ పూర్తి చేశారు. చదువుకున్న రోజుల్లో నేషనల్ సర్వీస్ స్కీమ్ (చీూా) స్వచ్ఛంద సంస్థలో చేరి, సమాజ సేవలో చేసిన అద్భుత కృషికి గుర్తింపుగా.. గత కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని రాజ్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆయన ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా, అవార్డు గ్రహీత మని సాయి వర్మ శనివారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని హైదరాబాద్ లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే డా. సంజాయ్ కుమార్ మని సాయి వర్మను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వర్మను స్ఫూర్తిగా తీసుకొని, మరెన్నో అవార్డులు తేవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రాష్ట్రపతి అవార్డు అందుకున్న మని సాయి వర్మకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అండగా ఉంటుందని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.

# నిర్లక్ష్యం నీడన మహిళా సంఘ భవనం

- మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురండి
- ప్రభుత్వానికి 'మహాలక్ష్మీ'ల వినతి



**నేటి సాక్షి, ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో నిర్మించిన మహిళ సంఘ భవనం నిర్లక్ష్యానికి గురైంది. సమాజంలో మహిళల సాధికారతకు ప్రభుత్వాలు అనేక నిధులు కేటాయించి భవనాలు నిర్మిస్తే వాటిని సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రారంభమైన మౌలిక వసతులు లేమి కారణంగా వినియోగంలోకి రాకుండా నిరుపయోగంగా మారుతున్నాయనే విమర్శలు ప్రజల్లో నుండి వస్తున్నాయి. దీనికి నిదర్శనంగా ఉమ్మడి వెల్లటూర్ మండలంలోనే మొదటి మహిళా సంఘ భవనం చర్లపల్లి గ్రామంలో సుమారు 36 గ్రామైక్య సంఘాలు అందులో 400 మంది సభ్యులు ఉండగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ.10 లక్షల నిధులతో నిర్మాణం కాగా అప్పటి ఛీప్ విప్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. తర్వాత మహిళలు సంఘాల పురోగతి, అర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి వంటి అనేక కార్యక్రమాలతో సమావేశాలు మహిళలు నిర్వహించుకుని వారి సాధికారతకు ఐక్యంగా బాటలు వేసుకున్నారు. కొద్ది సంవత్సరాలు ఇదే తరహాలో సజావుగా సాగిన.. కరోనా సంభవించడంతో సమావేశాల నిర్వహణ అవకాశం లేకపోవడం, మరోవైపు మౌలిక వసతులు కరెంటు సరఫరా, విధ్యుత్ దీపాలు, నీటి సరఫరా, పర్యవేక్షణ లేకపోవడంతో మహిళలు అటువైపు వెళ్లడం మానేశారు. క్రమేణ ఇదే అదునుగా భావించిన మందు బాబులకు, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. దీంతో మహిళలు మరింత భయంతో భవనం వైపు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. దీనిని వినియోగంలోకి తీసుకువచ్చేలా పలుమార్లు పత్రికల్లో వార్తలు వస్తున్న, ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి వెళ్లిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని మహిళలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా నూతన గ్రామ పంచాయితీ పాలక వర్గం ఏర్పడిన క్రమంలో ఇప్పటికైన మహిళ భవనానికి మరమ్మత్తులు చేపట్టి, మౌలిక సదుపాయాలు కరెంట్, నీటి సరఫరా అందేలా చొరవ చూపాలని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మహాలక్ష్మిల ఆత్మగౌవర ప్రతీకైన మహిళ భవనం వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మహిళలు, గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

- వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహణ



**నేటి సాక్షి, తిరుపతి/వెదురుకుప్పం:** డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని, కళాశాల ఐక్యూఏసీ విభాగం పర్యవేక్షణలో మహిళా సాధికారత సెల్ ఎంతో సమర్థవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మహిళా ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో వారు చూపే ఓర్పు మరియు నిబద్ధత అభినందనీయమని కొనియాడారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి విద్యార్థిని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా సాధికారత విభాగం సభ్యులు మాట్లాడుతూ, విద్యా రంగంలో మహిళలు సాధిస్తున్న పురోగతి దేశాభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్లు మరియు ఇతర అధ్యాపక బృందం కళాశాల అభివృద్ధిలో మహిళా టీచర్ల భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించగా, విధుల్లో ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలు బి.కళ్యాణి



- ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘన సన్మానం

**నేటి సాక్షి,నారాయణపేట,:** నారాయణపేట జిల్లా స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చివరి రోజైనా శనివారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం లో భాగంగా మరికల్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఎలిగండ్ల ఉపాధ్యాయురాలు శ్రీమతి బి కళ్యాణి ఎస్జిటి గారిని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ప్రణయ్,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ గోవిందరాజులు, జిల్లా సైన్స్ ఫారం అధ్యక్షులు శ్రీ భాను , మరికల్ మండల విద్యాధికారి శ్రీ మిర్జా కలీముల్ల, మరియు వివిధ మండలాల మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల భద్రతపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**నేటి సాక్షి తిరుపతి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అధికారులను వేధించడం, ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులపై బురద జల్లడం పరమావధిగా మారిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి విమర్శించారు. టీటీడీ పరిపాలన పూర్తిగా గాడి తప్పిందని పేర్కొంటూ, దీనికి అనేక ప్రత్యక్ష నిదర్శనాలు ఉన్నాయని ఆయన తెలిపారు. గత వైకుంఠ ఏకాదశి సందర్భంగా జరిగిన దురదృష్టకర ఘటనలో కొంతమంది భక్తులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికీ, ఏడాది గడిచినా ఇప్పటివరకు ఆ నివేదిక వెలువడకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. అదే విధంగా తిరుమల, తిరుపతిలో వరుసగా భద్రతా లోపాలు చోటుచేసుకుంటున్నా పట్టించుకునే నాథుడే లేడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తమ పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వానికి ఈ భద్రతా లోపాలపై లేఖలు రాశారని, దానికి ప్రతిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ, మా లేఖకు వివరణ ఇవ్వాలని ఆదేశించినప్పటికి ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. ఆలయాల భద్రతపై ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదనడానికి ఇదే నిదర్శనమని ఎంపీ గురుమూర్తి అన్నారు. ఆలయాల పరిపాలనను పూర్తిగా గాలికి వదిలేయడం వల్లనే నిన్న అర్ధరాత్రి సమయంలో మద్యం మత్తులో ఉన్న వ్యక్తి గోవిందరాజ స్వామి ఆలయంలోని నడిమి గోపురం ఎక్కి, పవిత్రమైన కలశాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించాడని పేర్కొన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేయడం, నకిలీ మద్యం విక్రయాలు జరగడం వల్ల ప్రజలు తాగి ఏం చేస్తున్నారో వారికే అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు కారణమైన వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే పటిష్ట చర్యలు చేపట్టాలని



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

# నూతనగా ఎన్నికైన మాల సంఘం అధ్యక్షులు



చిన్న నరసయ్య



మేకల ఉపేందర్



భూరం లక్ష్మణ్

**నేటి సాక్షి రూరల్ (భురం లక్ష్మణ్):** మెట్‌పల్లి పట్టణంలో గల ఇంద్రనగర్ మాల సంఘం లో ప్రతి సంవత్సరం నిర్వహించే అధ్యక్షుల ఎన్నికలో భాగంగా ఈరోజు ఒకటో సంఘం అధ్యక్షునిగా నిరటి చిన్న నరసయ్యను, రెండవ సంఘం అధ్యక్షునిగా మేకల ఉపేందర్‌ను. మూడో సంఘం అధ్యక్షునిగా భూరం లక్ష్మణ్ ను, వీరి ముగ్గురిని వారి కుల సంఘంలోని సభ్యులు అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన పెద్ద అధ్యక్షులకు సంఘ సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు,

# ఇంతియాజ్ అకాల మరణం తీరని లోటు

**నేటి సాక్షి: సారంగాపూర్ :** లచ్చక్కపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న యం.డి ఇంతియాజ్, అకాల మరణం పట్ల మేడిపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేసింది. నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సంతాప సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంతియాజ్, అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన మృతి పట్ల రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సహోద్యోగులు మాట్లాడుతూ ఇంతియాజ్, అత్యంత నిబద్ధత గల అధికారి. తన విధి నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా పనిచేస్తూ, తోటి ఉద్యోగులతో ఎంతో స్నేహభావంతో ఉండేవారు. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండల పరిషత్ అభివృద్ధి అధికారులు అంజుమ, నీరజ, మండల పంచాయతీ కార్యాదర్శుల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, జనరల్ సెక్రటరీ ప్రశాంత్, ట్రెజరర్ ఇళయ చంద్ర, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సంతోష్ కుమార్, మౌనిక, శ్రీనివాస్, వాజీద్, లక్ష్మణ్, ఆదిరెడ్డి, కార్యాలయ సిబ్బంది ఇతర ముఖ్యులు పాల్గొని తమ నివాళులర్పించారు.



# జడ్పీటీసీ బరిలో జంగం రెడ్డి

నర్వ మండలం లో అందరి నోట జంగం రెడ్డి బాలు మాట..



**నేటి సాక్షి నారాయణపేట( రిపోర్టర్ ఇమామ్ సాబ్ ):** త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికల్లో నారాయణపేట జిల్లాలోని నర్వ మండలంలోని జంగం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు సింగం రెడ్డి బాలరాజు జడ్పిటిసి బరిలో పోటీ చేస్తున్నట్లు నర్వ మండలంలోని ప్రతి గ్రామంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి. నర్వ మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన రాబోయే ఎన్నికల్లో జడ్పిటిసిగా జంగం రెడ్డి బాలరాజు పోటీచేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారని చర్చించుకుంటున్నారు. జంగం రెడ్డి బాలరాజు అన్ని పార్టీల నాయకులతో కార్యకర్తలతో మంచి గుర్తింపు ఉందని వివిధ గ్రామల ప్రజలు చర్చించుకుంటున్నారు. రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో జడ్పిటిసి స్థానానికి జనరల్ వచ్చిన, బీసీకి వచ్చిన పోటీలో ఉంటున్నట్లు నర్వ మండలంలో చర్చనీయాంశంగా మారింది. మక్తల్ నియోజక వర్గం ఎమ్మెల్యే, మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారితో మంచి గుర్తింపు ఉన్నట్లు నర్వ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# మేడిపల్లి సర్పంచ్ కు సన్మానం



**నేటి సాక్షి, మేడిపల్లి:** మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పెర్క రైతు సంఘం ఆధ్వర్యంలో మేడిపల్లి సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశవేని కృష్ణ మేడిపల్లి పురగిరి క్షత్రియ పెరుక సంఘం పెద్దమనుషులు చిపిరిశెట్టి రాజన్న, బొడ్డు రాజేష్, చిపిరిశెట్టి మహేష్,రాజేందర్, మల్లారెడ్డి,తిరుపతి, లింగారెడ్డి మల్లేశం, భూమరాజం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సొత్తు లభ్యం

ఆంజనేయస్వామి మహిమగా విశేష



**నేటి సాక్షి న్యూస్:** ఇంట్లో దొంగలించబడ్డ సొత్తు లభ్యం కాగా ఆంజనేయ స్వామి .మహిమ గా భావించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు .టిటిడి రాజనాల బండ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ .కథనం మేరకు... చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ గాజులవారిపల్లికి .చెందిన గిరిబాబు ఇంట్లో గత నెల 10న 70 గ్రాములు బంగారాన్ని చోరీ చేశారు .ఈ విషయమై చుట్టుపక్కల విచారించిన ఫలితం లేకపోవడంతో రాజనాల బండను ఆశ్రయించారు. అనుమానితులను బండకు పిలిపించి విచారించారు. మరొక వారానికి వాయిదా వేయడంతో వెళ్లారు ఈ క్రమంలో నేడు ప్రమాణం చేయాల్సి ఉంది. కాగా గుర్తు తెలియని వ్యక్తులు 70 గ్రాముల బంగారాన్ని గిరిబాబు ఇంటిముందు వేసి వెళ్ళిపోయారు గుర్తించిన గిరిబాబు కుటుంబ సభ్యులు రాజనాల బండ మహిమతోనే తనకు సొత్తు లభించిందని బండపై గల ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్



నేటి సాక్షి ( కోక్కుల వంశీ): పిల్లలకు భోజనం మంచిగా వండి పెట్టాలని వంటశాలనీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్ అన్నారు. శనివారం రోజున రుద్రంగి మండలం మానాల గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాల నందు మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు. అనంతరం పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకొని.. సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లూరి రాజారెడ్డి, లక్కాకుల రమేష్, ధీకొండ గంగానర్సయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# ఫంక్షన్‌లో పాల్గొన్న సీనియర్ నాయకులు



**నేటి సాక్షి : కేటి దొడ్డి** మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో శనివారం బాలయ్య స్వామి కుమార్తె హాఫ్ శారీ ఫంక్షన్ లో పాల్గొన్న కొండాపురం సీనియర్ నాయకులు ఈ సందర్భంగా బాలయ్య స్వామి కుమార్తె హాఫ్ సారీ ఫంక్షన్ లో పాల్గొని బహుమతులు అందజేసి అక్షంతలు వేసి దీవించారు ఈ కార్యక్రమంలో కొండాపురం మాజీ సర్పంచ్ మహానంది రెడ్డి నూతన ఉప సర్పంచ్ చిన్నభీమ్ రెడ్డి మరియు కొండాపురం సీనియర్ నాయకులు ఎర్ర భీమ్ రెడ్డి నాగిరెడ్డి అంపి రెడ్డి గుండప్ప చాకలి నరేష్ మంగలి విరేష్ మాస్ రంగస్వామి ఎస్. రాజు వడ్డీ నారాయణ, నారం యుగంధర్, రాజు, నీతిబొట్టు రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్యను అందించిన పూలే



నేటి సాక్షి తిరుపతి: మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరులో స్థానిక బాస్ కార్యాలయం నందు భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరు రవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు బాస్ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి ఆధునిక భారత మహిళ తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే వీరు కొనియాడారు బాల్యవివాహాలు, సతీసహగమనం, అంటరానితనం వంటి దురాచారాల నిర్మూలనకు విరోచిత పోరాటం చేశారని, వితంతువులకు పునర్వివాహాలు జరిపించాలని తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలే తో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ఏర్పాటుచేసి ఆ పాఠశాలకు భారతదేశంలోనే మొట్టమొదటి తొలి ఉపాధ్యాయురాలుగా పని చేశారని అదేవిధంగా జ్యోతిరావు పూలే- సావిత్రిబాయి పూలే దంపతులు శూద్రుల కోసం, మహిళల కోసం అనేక పాఠశాలలు స్థాపించి బహుజన వర్గాల వెలుగుల నింపి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించారని. రైతులు,కార్మికులు మహిళా హక్కుల కోసం అన్ని రంగాల్లో సమానత్వం కోసం సమరయుద్ధం చేసిన క్రాంతి జ్యోతి మాతా సావిత్రిబాయి పూలే అని, తుది శ్వాస వరకు సమాజసేవలో తరించిన ఆమె ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలందించడంతో ఆమెకు ఆ వ్యాధి సోకి తుదిశ్వాస విడిచారని, సావిత్రిబాయి పూలే జీవితం, పోరాటాలు త్యాగాలను నేటి సమాజం ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరు రవీంద్ర,యర్రబల్లి మల్లికార్జున, శివకుమార్, పల్లెపోగు హరినాథ, ముల్లంగి గురవయ్య, కిషోర్, మస్తాన్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి :** తిరుపతి ఆర్టీసీ మంగళం డిపోలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు మంగళం డిపో మేనేజర్ సుధాకర్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళం డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న స్టార్ కృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు టెక్నికల్ ఇంజినీర్లు అని శ్లాఘించారు. ఎందుకంటే ప్రతి సెకండ్ అప్రమత్తంగా ఉంటూ తనతో పాటు తన బస్సులోని ప్రయాణీకులందరినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు కాబట్టి. మంగళం డిపోలో డ్రైవర్లతోపాటు మెకానిక్ సిబ్బంది కూడా విశేష ప్రతిభ కనబరచుచున్నారని ఈ సందర్భంగా స్టార్ కృష్ణ కొనియాడారు.డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ మంగళం డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకుండా మనస్సు ప్రశాంతంగా ఉంచుకొని, ఏకాగ్రతతో డ్రైవింగ్ చేసి, జీరో ఆక్సిడెంట్ డిపో గా మంగళం డిపోకి మంచిపేరు తేవాలని సూచించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మద్యం సేవించి బస్సులు నడపరాదని, స్కూటర్ లో తిరిగేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పద్మావతి, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్మన్ మణి, అన్ని అసోసియేషన్ల నాయకులు, డ్రైవర్లు,మెకానిక్ లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆపదలో ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం



- చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న ఎమ్మెల్యేకి, కూటమి ప్రభుత్వ అధి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధితులు

**నేటి సాక్షి :**తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి, పాకాల మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 41 లక్షల 26 వేల 711 రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.... తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శీతాకాల సమావేశాలకు చిత్తూరు ఎంపీ

- ఏడు డిబేట్స్ లో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసిన చిత్తూరు ఎంపీ
- ప్రసాదరావు కృషిని కొనియాడుతున్న చిత్తూరు పార్లమెంటు ప్రజలు



**నేటి సాక్షి తిరుపతి:** న్యూఢిల్లీలో మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు 94 శాతం హాజరైయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసారు.ఏడు డిబేట్స్లో పాల్గొని,122 ప్రశ్నలకు, సమాధానాలను రాబట్టారు. ముఖ్యంగా హెల్త్ సెక్యూరిటీ, సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025, రైల్వే శాఖ కింద గ్రాంట్ నెంబర్ 80కి డిమాండ్, కేంద్ర బడ్జెట్ 2025-26, బ్యాంకింగ్ చట్టాల సవరణ బిల్లు 2024 పై లోక్ సభలో జరిగిన చర్చలో పాల్గొని, ఆయా శాఖలకు సంబంధించిన మంత్రుల నుంచి సమాధానాలతో పాటు ఫలితాలను రాబట్టారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., అలాగే ఎన్హెచ్ఎం కింద మెటర్నిటీ యూనిట్స్ అప్ డేట్స్, ఎం జిఎన్ఆర్ఇజిఎస్ పథకం అమలు, జిల్లా సెషన్స్ కోర్టులు ఏర్పాటు, పిఎం ఎస్ వైకింద మెగా ఫుడ్ పార్క్స్, హోటల్ వయో అభ్యుదయ యోజన కింద వచ్చిన నిధులు ఆంధ్రప్రదేశ్ కు ఏ మేరకు మంజూరయ్యాయో అన్న అంశాలకు సంబంధించిన ప్రశ్నలు వేసిన చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ.., కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందనతో పాటు ప్రతి అంశానికి లిఖితపూర్వకంగా సమాధానాలు కూడా రాబట్టారు. ఈ నేపథ్యంలో

### ఆంధ్రప్రదేశ్ హక్కులు..,

ప్రజా ప్రయోజనాల సాధన కోసం లోక్సభలో తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని, చిత్తూరు పార్లమెంటు ప్రజలు కొనియాడుతున్నారు.

# ప్రతి వార్డుల్లో పోటీ చేస్తాం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



**నేటి సాక్షి:** చెన్నూరు పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్ అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికల సనహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాణ్ణి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశం లో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్ లో చెన్నూరు పట్టణ ప్రజలు అధిక మెజార్టీ ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే అదే విధంగా ఇప్పుడు ముందున్న మున్సిపల్ ఎన్నికలలో కూడా బీజేపీ ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని, గత ఎన్నికల్లో ఒక్క బీజేపీ మాత్రమే ధీటుగా సమాధానం ఇచ్చిందని అన్నారు ప్రతి ఒక్క బీజేపీ బూతు స్తాయి నాయకులు కార్యకర్త పార్టీ ని ముందు ఉండి గెలిపించడానికి కృషి చేయాలని కార్యకర్తల కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, రాపర్తి వెంకటేశ్వర్, జాడి తిరుపతి, కొండపాక చారి, వెంకట నర్సయ్య, కమ్మల శ్రీనివాస్, ఏతం శివకృష్ణ , కాయిత వెంకటేష్, మౌనిక రౌత్ శంకర్, దుర్గాప్రసాద్, రాజన్న,శంకర్, వెంకట్, చిరంజీవి, శ్రీ వర్ధన్,మహిళా నాయకురాళ్ళు శ్రావణి స్వరూప, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదుపు లక్ష్మి గ్రామైక్యసంఘం సమావేశం

### సర్పంచ్ ఆరుకొంతం గోపాల్ రెడ్డి ఉప సర్పంచ్ మామిడి జైపాల్ రెడ్డికి సన్మానం

**నేటి సాక్షి, ( బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని చొక్కారావు పల్లె గ్రామంలో పొదుపు లక్ష్మి గ్రామైక్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఆరుకొంతం గోపాల్ రెడ్డి ఉపసర్పంచ్ మామిడి జైపాల్ రెడ్డిని మహిళా సంఘాల సభ్యులు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం సర్పంచ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి వివో నూతన భవనానికి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళల సహకరిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షురాలు అన్నాడి శ్రీ వాణి, కార్యదర్శి అన్నాడి అంజవ్వ, కోశాధికారి బూర రేణుక, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పూలె జయంతి వేడుకలు



**నేటి సాక్షి:** భీమారం మండలం ఒడ్డాడు గ్రామంలో సావిత్రి భాయి జయంతి సందర్భంగా స్థానిక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, ని శాలువతో సత్కరించారు. సావిత్రి భాయి ఆడపిల్లల చదువుకు ఎంతో కృషిచేసారన్నారు. ఎన్నో పోరాటాలు ఎదుర్కొని దేశంలోనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరొంది ఎంతో మందికి విద్యాబోధన కల్పించారని పేర్కొన్నారు. విద్యార్థులు సావిత్రి బాయి గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని వారి ఆశయాలను కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, ఉపాధ్యాయులు లింగమూర్తి, మహేందర్, ధన లక్ష్మి, ఎఎపిసి చైర్మన్ లహరి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కృషి చేయాలి





**నేటి సాక్షి న్యూస్:** మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సెమీ పతి కోరారు శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో .ఎంపీపీ గాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రానున్న సంక్రాంతి లోపు ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు .ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు .చేరువేయడంలో అధికారులు ముందుండాలన్నారు అధికారులు ప్రజలకు బాధ్యులుగా పనిచేసి మంచి పేరు తేవాలన్నారు .జడ్పీటిసి దామోదర్ రాజు .వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి. తదితరులు పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని వాటిని పూర్తిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంకా ఎంపీడీవో లీలా మాధవి .సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి .సింగల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ రాయల్. వైస్ చైర్మన్ నరసింహులు యాదవ్ .అన్ని శాఖలకు చెందిన అధికారులు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**నేటి సాక్షి** :వికారాబాద్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌కినూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ ని అడిషనల్ కలెక్టర్ జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని ట్రైన్ కలెక్టర్ ని, జిల్లా పంచాయతీ అధికారిని వికారాబాద్ జిల్లా ఎంపీడీవోల సంఘం తరపున జిల్లాలోని ఎంపీడీవోలు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ కలెక్టర్ సార్ కి జిల్లాలోని పేద విద్యార్థుల కొరకు 100 దుప్పట్లు, నోట్ బుక్స్ టవల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింహులు, కార్యదర్శి అనురాధ, ఉపాధ్యక్షుడు వెంకన్న గౌడ్, జాయింట్ సెక్రెటరీ ఉషశ్రీ వికారాబాద్ ఎంపీడీవో డాక్టర్ కె వినయ్ కుమార్, యాలాల్ ఎంపీడీవో శ్రీనిజ, దోమ ఎంపిడిఓ గ్యామా, రామకృష్ణ కుల్కచర్ల ఎంపిడిఓ,



దూలతాబాద్ మండలం శ్రీనివాస్, దుద్యాల మండలం శ్రీనివాస్ రెడ్డి, పెద్దేముల్ మండలం రతన్ సింగ్ ,కోటిపల్లి మండల్ హేమంత్, తదితర ఎంపీడీవోలు పాల్గొనడం జరిగింది.

# ఓటర్ల జాబితాలో తప్పులు సవరించాలి

- రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కు వినతిపత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు



**నేటి సాక్షి,(పూరెళ్ల బాపు):** జగిత్యాల మున్సిపల్ అధికారులు రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని దానిని సవరించుట గురించి ఈరోజు స్థానిక =ఞూ ~ూూ కి వినతిపత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు. వారు మాట్లాడుత రానున్న మున్సిపల్ ఎన్నికల నేపద్యంలో జగిత్యాల మున్సిపల్ అధికారుల రూపొందించిన ఓటరు జాబితా తప్పుల తడకగా ఉంది,అధికారుల తప్పిదంతో ఆరు కిలోమీటర్ల దూరంలో గ్రామంలో ఉండాల్సిన ఓటర్లు పట్టణంలోకి వచ్చారు. ఓటరు జాబితాపై పట్టణ ప్రజలు అసహనం వ్యక్తం చేసున్నారు. జగిత్యాల పట్టణంలో ఇదివరకు 48 వార్డులు ఉండగా వాటిని 50 వార్డులకు పెంచారు. వాటి హద్దులు కూడా ఏర్పాటు చేసి తుది నోటిఫికేషన్ వెలువరించారు. ప్రస్తుతం జగిత్యాల మున్సిపల్లో 50 వార్డులలో 96,410 ఓటర్లు ఉండగా, 149 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి జాబితాను మున్సిపల్ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాలలో ముసాయిదా జాబితాను ప్రకటించారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ పంచాయతీలో ఉన్న 100 మంది ఓటర్లను సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 19 వార్డు శంకులపల్లి ప్రాంతంలో చేర్చారు. పలు వార్డుల్లో ఓట్లను తొలగించి వేరే ప్రాంతానికి చెందిన వారిని కొన్ని వార్డులో చూపారు. రెండు ఇళ్లు పక్కపక్కనే ఉంటే ఓ ఇంటిని ఈ వార్డులో చూపగా మరో ఇంటిని మరో వార్డులో చూపారు. ఇక ధర్మపురి రోడ్డులో ఉన్న వార్డుల లో అయితే ఎన్నో ఏళ్లు ఆయా వార్డులను జాతీయ రహదారి విడ దీస్తుంటే మున్సిపల్ అధికారులు మాత్రం రోడ్డుకు అవతలివైపు విజయపురి కాలనీకి చెందిన మరో వార్డులో ఉన్న ఓటర్లను మిషన్ కాంపౌండ్లో, మిషన్ కాంపౌండ్లో ఉన్న ఓటర్లను విజయపురి కాలనీలో చూపించారు. ఇక ధరూర్ క్యాంపులోని 12 వార్డులో ధరూర్ గ్రామానికి చెందిన సుమారు 80 మంది ఓటర్లతో పాటు కరీంనగర్ రోడ్డు అవతల 8వ వార్డులో ఉండే గోత్రాల కాలనీకి చెందిన 40 మం ది ఓటర్లను చేర్చారు. 50 వార్డులలో సగానికి పైగా తప్పుల తడకగానే ఓటరు జాబితా రూపొందించినట్లు తెలుస్తోంది. ఓటరు జాబితాను సవరించి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులూ భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ~ాజూ రాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కషినాధం ,పుప్పల సత్యనారాయణ ,బిజెపి సీనియర్ నాయకులూ మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ ,జిల్లా సామజిక సమర్సత అధ్యక్షులు చిట్ల గంగాధర్ ,వేముల దేవరజం ,ఎడమల వెంకట్ రెడ్డి,నాయిని సంజీవ్ రావు ,దోనకంటి రాజేశ్వర్ రావు,పరాంకుశం నరేందర్ , కే కృష్ణ ,సిరిపురం గంగారం కొత్తకొండ బలాన్న ,న్యాయవాది అనుమాండ్ల బుజంగం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పాటల మాణిక్యాలకు సన్మానం

- జానపదానికి పట్టాభిషేకం గ్రామీణ కోకిలకు గౌరవం
- నక్క లక్ష్మీలు గంగవలను సత్కరించిన సర్పంచ్ మహేష్
- మన గ్రామ గర్వం. మన జానపద కళాకారులు



**నేటి సాక్షి -(పూరెళ్ల బాపు):** మన మట్టి వాసనను, జానపద సంస్కృతిని తమ పాటల ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తూ, గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామానికి చెందిన నక్క లక్ష్మిలు నక్క గంగవ్వలను గ్రామ సర్పంచ్ పోన్ శెట్టి మహేష్ ఘనంగా సన్మానించారు. వారి ప్రతిభను గుర్తించిన సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ వార్డు సభ్యులు కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఫోన్ శెట్టి మహేష్ మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుతూ, మన సంస్కృతిని భావి తరాలకు అందిస్తున్న ఇలాంటి కళాకారులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యతని కొనియాడారు. గ్రామీణ కళాకారుల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రంజిత్ కుమార్, వార్డు సభ్యులు అరికెళ్ల నవీన, ప్రశాంత్, శెట్టి లక్ష్మి రవీందర్, మారిశెట్టి సంధ్య రాజు, ముత్తునూరి రాయమల్లు, సట్టా నరసయ్య, కందుల లాస్య శేఖర్ గౌడ్, బండారి సంజీవ్, గర్వందుల కళ్యాణి జలంధర్ గౌడ్,రాజుల గంగారాం,గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'పొగ మంచు' కింద ప్రమాదం

**నేటి సాక్షి,నల్లబెల్లి :** చలికాలంలో తరచూ పొగ మంచు కారణంగానే ప్రమాదాలు జరుగుతుంటాయి.ప్రస్తుతం వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరుగుతున్నందున వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని నల్లబెల్లి ఎస్సై వడిచర్ల గోవర్ధన్ సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. దట్టమైన పొగమంచు వల్ల రహదారిపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులు కనిపించే అవకాశం తక్కువగా ఉంటుందని, ఇది ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.



### వాహనదారులు పాటించాల్సిన జాగ్రత్తలు:

మంచు కురుస్తున్నప్పుడు వాహనాలను అతివేగంతో నడపరాదు. హెడ్‌లైట్లను 'లో బీమ్'లో ఉంచి, ఫాగ్ లైట్లను తప్పనిసరిగా వాడాలి.చాలా అత్యవసరమైతే తప్ప తెల్లవారుజామున ప్రయాణాలు చేయవద్దు. ఒకవేళ వెళ్లాల్సి వస్తే బ్రేకులు, లైట్లు, టైర్ల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవాలి.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడటం, అజాగ్రత్తగా ఓవర్‌టేక్ చేయడం వంటి పనులు చేయరాదని ఎస్సై గోవర్ధన్ విజ్ఞప్తి చేశారు.

# జైన్ పరిశ్రమ ప్రారంభానికి కృషి



**నేటి సాక్షి:** గత ఏడు సంవత్సరాలుగా జైన్ పరిశ్రమను ప్రారంభించి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఆందోళనలు నిర్వహించడం జరిగిందని నేడు జిల్లా కలెక్టర్ గారు, ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వం జైన్ పరిశ్రమను ప్రారంభానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఈ ప్రాంత యువతకు సంతోషించదగ్గ విషయమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం రమేష్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు.అలాగే తంగేడంచ ఫారం భూములు కూడా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి చూడాలని 1000 ఎకరాల ఫారం భూముల్లో పలు వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు వ్యవసాయ విశ్వవిద్యాలయాలకు నిలయం గా అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. పరిశ్రమ ప్రారంభంకి కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ గారికి నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య గారికి ధన్యవాదములు తెలుపుతున్నామని వారు అన్నారు.

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

రైతులకు యూరియా యాప్ పై అవగాహన కల్పించిన రుషేంద్ర మణి



**నేటిసాక్షి, :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కష్టాలను తొలగించేందుకు తీసుకొచ్చిన యూరియా యాప్ పై శనివారం రైతులకు దామరచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి రూషేంద్రమణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యూరియ యాప్ వల్ల రైతులు ఇంట్లో కూర్చొని యూరియా బుక్ చేసుకొని చేసుకున్న రోజే యూరియా తీసుకోవచ్చని, ఈ యాప్ వల్ల రైతులు యూరియా కోసం గంటల తరబడి ఎరువుల దుకాణం వద్ద వెళ్లి నిలబడే బాధా లేకుండా, వెంటనే తీసుకోవచ్చని, రైతుకి సమయం ఆదా అవుతుందని, అదేవిధంగా రైతులు బ్లాక్‌లో తీసుకోకుండా నేరుగా తనే తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫెర్టిలైజర్ డీలర్లు యూరియా పై రైతులను ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వ ధరకే యూరియా అమ్మాలని తెలిపారు. అదే విధంగా రైతులు యాప్ డౌన్లోడ్ చేసుకొని, యూరియ పొందారని, దీని పట్ల రైతులు యూరియా యాప్ బాగా పనిచేస్తుందని హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పార్వతి, రైతులు శ్యామ్ సుందర్ రెడ్డి, రవి, జీడీయ్య, వెంకటరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**నేటి సాక్షి పాములపాడు:** మండల కేంద్రమైన పాములపాడులో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ఆర్ గోపాల్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళలు విద్యను అభ్యసించేలా ఎనలేని కృషిచేసిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి నాగ లింగమయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, ఉపాధ్యక్షులు జాలా రామ్ మోహన్, హేమ చంద్ర, బాలస్వామి, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణయ్య, చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకలు



**నేటి సాక్షి :**చిలుకూరులో నూతన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, పాలకవర్గం గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు, అంగన్వాడి టీచర్లకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుల్లమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని, సమాజానికి తమ వంతు సహకారం, సేవ అందించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి పాటుపడతామని ఆమె హామీ ఇచ్చారు.

# సాయిత్రిబాయి జయంతి వేడుకలు



**నేటి సాక్షి న్యూస్:** మండలంలోని చారాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సాయిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని , ఉపాధ్యాయునీయురాలైన వసంత,స్రవంతి లకు దుశ్శాలువతో సత్కరించిన ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మట్లాడుతూ సాయిత్రిబాయి పూలే మరెవరో కాదు భారతీయ సంఘ సంస్కర్త మరియు భారతదేశపు మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని,స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే అని మరియు వారి జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. ఆమె అధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను,అవమానాలను ఎదుర్కొంది అని వారిని ఆదర్శంగా తీసుకొని ఎంతో మంది మహిళా ఉపాధ్యాయులు ముందంజులో ఉండాలని ఆయన తెలిపారు. ఉపాద్యాయుడు గణేష్ మాట్లాడుతూ అందరూ చదువుల తల్లి సరస్వతి అంటారు. ఐతే చదువుల తల్లి సరస్వతి కాదు సావిత్రిబాయి పూలే అని, ఈ రోజు ప్రతి మహిళ పురుషులతో పాటు ఉన్నత స్థాయిలో ఉన్నారంటే కారణం మాతా సావిత్రి బాయి పూలే నని ఆయన అన్నారు. కాబట్టి ఆవిడను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు మీరందరూ పాటుపడాలని వారు తెలియజేశారు



## ప్రభుత్వ కళాశాలలో బడి బాట

**నేటి సాక్షి. (బూరం లక్ష్మణ్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బడి బాట చేపట్టారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాం అధ్యక్షతన జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకల కార్యక్రమంతో పాటు బడి-బాట కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే చేరాలని పిలుపునిచ్చారు.సంఘ సంస్కరణతో పాటు మహిళలకు విద్య అందించాలన్న లక్ష్యంతో సావిత్రీ భాయి పూలే చేసిన కృషి ప్రశంసనీయమని, ఆమె ఆశయాలను సాధించటానికి కృషి చేయాలని ఆయన సూచించారు.మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ, బీ కాం. (కంప్యూటర్) కోర్సులు ఉన్నాయని, భవిష్యత్తులో ఈ కోర్సుల వల్ల ఉద్యోగావకాశాలు పొందవచ్చని విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య హితవు పలికారు. మెట్ పల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, కళాశాలలో జిజ్ఞాస, కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన తరగతి గదులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల సిబ్బంది బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమార్,అంజయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, నర్సయ్య, జగపతి, వెంకన్న, ప్రతిభ, స్వర్ణలత, మహేశ్వరి తదితరులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ

సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి...

ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి...



**నేటి సాక్షి, (గుండ ప్రశాంత్ గౌడ్):** గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ నుండి వెళ్లే బ్యాక్ వాటర్ చర్చి వాడలో గత కొద్ది కాలంలో ఇళ్లల్లో చేరడంతో ప్రజలు అస్తవ్యస్తంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి, వార్డు సభ్యులు రాహుల్, గంగజల, మధు, లత, సౌమ్య ఇట్టి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అదేవిధంగా ఓర్రెలో పిచ్చి మొక్కలు చెత్త చెట్లపొదలు అక్కడే ఉండే కొందరు ఓర్రెను కబ్జా చేసి వాటర్ పోకుండా ఆటంకం కలిగించడం జరిగిందని, అదేవిధంగా సంబంధిత రెవెన్యూ అధికారులకు ఎంపీడీవో, ఇరిగేషన్ ఎఇ, కి సందర్శించి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇవ్వడం జరిగింది

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

- కోడంగల్‌లో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



**నేటి సాక్షి వికారాబాద్:** రోడ్డు భద్రత మాసోత్సవాల'లో భాగంగా, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,కోడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో కలిసి కోడంగల్ ప్రధాన చౌరస్తాలో భారీ మానవహారంగా ఏర్పడి, వాహనదారులకు రోడ్డు నిబంధనలపై ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. సభను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "క్షణ కాలం అజాగ్రత్త, మితిమీరిన వేగం ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తుంది. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద తమ కోసం ఎదురుచూసే తల్లిదండ్రులు, భార్యాపిల్లలను గుర్తుంచుకొని వాహనం నడపాలి" అని, ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, విన్యాసాల జోలికి వెళ్లకూడదని, హెల్మెట్ అనేది కేవలం చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాదని, అది మీ ప్రాణానికి రక్షణ కవచమని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత అంశాలను వివరిస్తూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం (డ్రంక్ అండ్ డ్రైవ్), వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి ప్రాథమిక సూత్రాలను పాటించాలని కోరారు. "రహదారి నిబంధనలు అనేవి శిక్షలకోసం కాదు, మీ క్షేమం కోసం రూపొందించబడ్డాయి. వేగాన్ని మీ మనస్సు ద్వారా యంత్రించుకోవాలి" అని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, తమ ఇంట్లోని పెద్దలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని వారించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.చివరగా, రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెల రోజుల కార్యక్రమం మాత్రమే కాదని, అది ప్రతి రోజూ, ప్రతి ప్రయాణంలో అనుసరించాల్సిన 'జీవన విధానం' కావాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసం పాటుపడుతుందని, ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నియమాలను గౌరవిస్తూ, సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవిఐ శ్రీ లక్ష్మి, పరిగి డిఎస్పి శ్రీనివాస్, పరిగి ఎంవిఐ వేరేంద్ర నాయక్, కోడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, కోడంగల్ ఎస్ఐ సత్యనారాయణ, కోడంగల్‌లోని లారీ,ఆటో యూనియన్ సభ్యులు, కళాశాల, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అనాథ పిల్లలకు జీవన్ రెడ్డి భరోసా

- తక్షణ ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి

**నేటి సాక్షి (పూరెల్ల బాపు):** తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిపోయిన ముగ్గురు చిన్నారులకు మాజీ మంత్రిజీవన్ రెడ్డి భరోసా కల్పించారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామాన్ని శనివారం సందర్శించిన ఆయన, ఇటీవల తండ్రి,తల్లి మరణంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారులను స్వయంగా కలిసి పరామర్శించారు. చిన్న గుడిసె నీడలో భవిష్యత్తు అంధకారంలోకి జారుతున్న ఆ పిల్లల పరిస్థితిని కళ్లారా చూసిన జీవన్ రెడ్డి చలించిపోయారు. వారి జీవన పరిస్థితులు, వయసు, చదువు, ఆరోగ్యం వంటి వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, తక్షణ ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఈ పిల్లలు ఒంటరివాళ్లు కారు. చదువు, భవిష్యత్తు బాధ్యత సమాజానిదే. వీరిని హాస్టల్‌లో ఉంచి మంచి విద్య అందించేలా నేను వ్యక్తిగతంగా చొరవ తీసుకుంటాను అని హామీ ఇచ్చారు. అవసరమైనప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా తనను సంప్రదించాలని, తాను అండగా ఉంటానని స్పష్టంగా తెలిపారు.పిల్లలతో మమేకమై మాట్లాడిన ఆయన, వారి మనసుల్లో భయం కాకుండా భరోసా నింపే ప్రయత్నం చేశారు. ఆ క్షణాలు అక్కడున్న గ్రామస్తులందరికీ భావోద్వేగంగా మారాయి. "ఇలాంటి సమయంలో రాజకీయాలు కాదు మానవత్వమే ముఖ్యం" అన్న సందేశాన్ని జీవన్ రెడ్డి చర్యలు స్పష్టంగా తెలిపాయి. తల్లిదండుల్ర మృతి తర్వాత ఎవరి తలుపు తట్టాలో తెలియక అయోమయంలో ఉన్న ఆ ముగ్గురు చిన్నారులకు, ఈ సందర్శన ఒక ఆశాకిరణంగా మారింది. పభ్రుత్వంతో పాటు పజ్రాపత్రినిధులు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ఈ రోజు ఒక చేయి చాచితే రేపు మూడు జీవితాలు వెలుగులో నిలబడతాయి. అనాథ బాల్యానికి ఆదరణే నిజమైన మానవత్వమని జీవన్ రెడ్డి కల్లెడ పర్యటన నిరూపించింది.



# సాకేత కళాశాలలో పూలే జయంతి వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** భారతదేశ గొప్ప సంఘసంస్కర్త, మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాకేత జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అండ్ చైర్మన్ నరేందర్ రెడ్డి, హనుమంత రెడ్డి లు మాట్లాడుతూ, మహిళల విద్యకు సావిత్రిబాయి పూలే ఎనలేని సేవ చేశారని వారి సేవలను కొనియాడారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఉదయ మాట్లాడుతూ, దాదాపు 200 సంవత్సరాల క్రితమే సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతలను రూపుమాపడానికి బాలిక విద్యకి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్తని అన్నారు. అనంతరం మరో గ్రంథాలయ ఉద్యమ నేత కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ, పూణేలో మొట్ట మొదటిసారిగా బాలిక పాఠశాల స్థాపించి సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి చేశారని ఎన్నో అవమానాలను భరించి, సావిత్రిబాయి పూలే సమాజంలో అసమానతల ను రూపుమాపడానికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కళాశాల అధ్యాపకు బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో తనిఖీలు

**నేటి సాక్షి ( రాధారపు నర్సయ్య )** కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో గల రెస్టారెంట్లు, హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో శనివారం తనిఖీలు నిర్వహించారు.

## పరిశుభ్రత పాటించకపోతే కఠిన చర్యలు

పరిశుభ్రత పాటించని, మరియు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడే యజమానులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ.. పట్టణంలోని స్వీట్ హోమ్ లు, బేకరీలు, హోటల్లు, రెస్టారెంట్లు నిర్వహించే యజమానులు పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన పరిశుభ్రమైన తాజా ఆహారాన్ని మాత్రమే ప్రజలకు విక్రయించాలని, మరియు సరైన నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలియజేశారం.అంతేకాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని కోరారు. లేనిపక్షంలో క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి భారీ మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఈ తనిఖీలలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ ,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కల్వకోట గ్రామంలో పూలె జయంతి



నేటి సాక్షి: మహిళ విద్య వికాసానికి సావిత్రి బాయి పూలె చేసిన కృషి చిరస్మనీయం అవమానాలను ఎదురించి అక్షర జ్యోతులు వెలిగించిన ధీశాలి సావిత్రి బాయి, భారతదేశంలో అక్షర విప్లవానికి నాంది పలికిన మహనీయురాలు, దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో అత్యంత ఘనంగా జరిగాయి. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సమాజంలో మహిళా విద్య అనే మాటే వినిపించని రోజుల్లో, చీకటి మయమైన జీవితాల్లో వెలుగులు నింపిన జ్ఞాన దీపం సావిత్రిబాయి పూలే,అని ఆయన కొనియాడారు. చదువు అనేది కేవలం ఉద్యోగాల కోసం కాదని, అది మనిషిని స్వతంత్రంగా ఆలోచింపజేసే గొప్ప ఆయుధమని ఆమె నమ్మారని, అందుకే ఎన్ని అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా బాలికలకు విద్యను అందించారని గుర్తు చేశారు. సావిత్రిబాయి కేవలం ఉపాధ్యాయురాలిగానే కాకుండా, సమాజంలోని కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపడానికి నిరంతరం శ్రమించిన గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎడ్ల లక్ష్మీ నర్సయ్య,బన్న రాజేందర్, పానుగంటి రాజు, బొడ్డు నరేష్, లింగంపల్లి భరత్, ఎండి మోసిన్, గోడ దాసు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం..

- అక్టోబర్ అంటూ కొత్త హై డ్రామా?
- రెండేండ్లయినా ఇంకెప్పుడు రోడ్డేస్తరు?
- ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీలు నీటిమూటలేనా
- రోడ్డు పనులను ప్రారంభించకుంటే ఉధ్యమాన్ని ఉధృతం చేస్తాం

**నేటి సాక్షి, (బుర్ర అంజయ్య గౌడ్):** ఒడ ఎక్కేదాకా ఒడ మల్లన్న ఒడేక్కాక బోడి మల్లన్న అన్న చందంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తీరు ఉందని, సాధారణ ఎన్నికలప్పుడు లబ్ధిపొందేందుకు డబుల్ రోడ్డు పేరుతో రాజకీయం చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి.తీరా డబుల్ రోడ్డును రెండు సంవత్సరాలు అయినా పూర్తి చేయకుండా చేతులెత్తేసిన ఘనత కవ్వంపల్లికే దక్కుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంద రోజుల్లో గుండ్లపల్లి నుండి గన్నేరువరం మీదుగా ఇల్లంతకుంట మండలం పొత్తూరు వరకు రెండు వరుసల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా ప్రజలను నిండా ముంచి అవస్థల పాలు చేసింది ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కంకర తేలిన రోడ్డుతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, గునుకుల కొండాపూర్ వద్ద ప్రమాదకరంగా ప్రమాదం పొంచి ఉన్నా ఇప్పటికీ శాశ్వత చర్యలు తీసుకోలేదని అన్నారు. డబుల్ రోడ్డు పేరుతో యువజన సంఘాల ఆధ్వర్యంలో అఖిల పక్ష నాయకులు గుండ్లపల్లి రాజీవ్ రహదారిపై ధర్నా చేస్తామన్న హెచ్చరికతో ఉలిక్కిపడిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ 15 రోజుల్లో రోడ్డు పనులను ప్రారంభిస్తామని వీడియో సందేశం విడుదల చేశారని, ఇప్పటికీ రెండు నెలలు గడిచినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని, రోడ్డు పనులను ప్రారంభించడంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అక్టోబర్ నెల నాటికి డబుల్ రోడ్డు పనులను పూర్తి చేస్తామన్న ప్రకటన హాస్యాస్పదంగా ఉందని, ఎమ్మెల్యే కవ్వంపల్లి నిర్లక్ష్య వైఖరితో రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రభుత్వం, సంబంధిత మంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయించి పనులను వెంటనే ప్రారంభించాలని లేనిపక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో పూలే జయంతి



- మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్.

**నేటి సాక్షి వికారాబాద్:** ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మహనీయురాలి చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించడం జరిగింది.తదనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ."అక్షరమే ఆయుధంగా మహిళల విద్య కోసం, సాధికారత సమాజ మార్పు కోసం పోరాడిన ధీశాలి, దేశ తొలిమహిళా ఉపాధ్యాయురాలు, అణచివేతపై అక్షర విప్లవం సృష్టించిన స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే అని. ఆడపిల్లలను తల్లిదండ్రులు జన్మనిస్తే-సావిత్రిబాయి పూలేవారి జీవితాలలో వెలుగునిచ్చింది. కులాన్ని, అంటరానితనాన్ని, పేదరికాన్ని దూరం చేసే ఒకే ఒక్క శక్తి, ఆయుధం "చదువు" మాత్రమే అని సావిత్రిబాయి పూలే నిరూపించారు. అగ్రకులంలో పుట్టిన ఆడపిల్లకైనా- అంటరానితనంలో పుట్టిన పేద ఆడబిడ్డకైనా ఒకే రకమైన చదవు అందించాలని "మనువాదాన్ని తలదన్ని" మహిళల చదువుల కోసం, హక్కుల కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆడపిల్లను ఇంటి నాలుగోడల మధ్య నుంచి బయటికి రప్పించి ప్రపంచానికి వారి యొక్క శక్తిని, జ్ఞానాన్ని పరిచయం చేయించిన గొప్ప మహిళా సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు సాయి, సుదర్శన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు రాయల్ నవీన్, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల,మహిళల విద్యా విప్లవ జ్యోతి పూలే



**నేటి సాక్షి పాములపాడు:** సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా పాములపాడులోని, సేవా భారతి(వైఆర్‌డిఎస్) కార్యాలయం దగ్గరమాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్, జి.ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు నాగంపల్లె వెంకటరెడ్డి, మేకల. సుధాకర్, రాజేష్, తదితర నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా అర్పించారు. సావిత్రి బాయి పూలే అమర్ రహే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైనివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, బీసీ సంఘం నాయకుడు జీ.సాయి కృష్ణ, సేవా భారతి( వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు-ఎస్. షర్ఫుద్దీన్ అలి, తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక చరిత్ర వ్యక్తిగా మాత్రమే కాకుండా వృత్తి నిబద్ధతకు మరియు సామాజిక బాధ్యత ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచిన విధానాన్ని మహిళా ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తీర్చిదిద్దుతూ సామాజిక బాధ్యతలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని శ్రద్ధగా చదివి లక్ష్యం ను ఆత్మవిశ్వాసమును ధైర్యమును స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో రాణించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే గారు స్త్రీ విద్య కోసం మహిళా హక్కుల కోసం దళితుల కోసం, శూద్రుల కోసం, వెనకబడిన వర్గాల కోసం భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో చేసిన కృషి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయిపూలే భారతీయ సంఘసంస్కర్తగా ఉపాధ్యాయునిగా రచయిత్రగా మహిళా ఉపాధ్యాయులకు సమాజానికి మార్గదర్శకం కుల వ్యవస్థకు పితృస్వామానికి వ్యతిరేకంగా పోరాటం చేయటంలో బాధ్యతగా భావించి దంపతులైన సావిత్రిబాయి పూలే గారు మహాత్మ జ్యోతిరావు పూలే అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి, చరిత్రకే స్ఫూర్తిదాతలుగా నిలిచారు విద్య శక్తివంతమైన సాధనమని బాలికల విద్య కోసం సమాజంలో వ్యతిరేకత ఉన్న, అవమానాలు ఎదురైనా ధైర్యంగా ఆడపిల్లలు చదవాలని 1848 సంవత్సరంలో పూణేలో పాఠశాలను స్థాపించి మరల ఇంకా 50 పాఠశాలలో స్థాపించారన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ సంఘాన్ని స్థాపించి మహిళా హక్కుల కోసం పోరాటం పోరాటం చేసి, మహిళా సాధికారతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు ప్లేగు వ్యాధి రోగులకు సేవలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాలలో రాణించి సామాజిక సేవలో మార్గదర్శకంగా నిలవాలని కోరారు.

# ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీ




**నేటి సాక్షి కొమురంఅష్మద్:** కోయవాగు గ్రామానికి చెందిన మాదరవేణి అక్షర తండ్రి రవికుమార్ అనే అమ్మాయిని నింధితుడి క్లినిక్కి తీసుకొచ్చారు. నింధితుడి అక్షర కి సిబిపి, వైడల్ రక్త పరీక్ష చేసి నింధితుడి అక్షర చేతికి క్యానుల పెట్టి గ్లూకోజు పెట్టి వామిటింగ్ తగ్గడానికి వామికైండ్ అనే ఇంజక్షన్ ని ఇచ్చాడు మూడవరోజు తల్లిదండ్రులు వాంతింగ్స్ తగ్గట్లేదు అని రాగా నింధితుడి అక్షరకి వామికైండ్ ఇంజక్షన్ క్యానులాలో ఇచ్చి కాగజ్నగర్ దయాగ్నొస్టిక్ వెళ్లి అబ్డామిన్ స్కానింగ్ తీసుకోండి అని రిఫర్ చేయగా వాళ్ళు దయాగ్నొస్టిక్స్ సెంటర్ కెళ్ళి రిపోర్ట్ లో కిడ్నీలో నుండి బ్లడ్ యూరిన్ ద్వారా బ్లడ్ లాస్ అవుతుంది అని చెప్పాడు వెంటనే అక్షర ను వారి తల్లి ధండ్రులు మెరుగైన చికిత్స గురించి హైదరాబాద్ లోని రింబో. ఆసుపత్రి నంధు అడ్మిట్ చేసినారు. చికిత్స పొంధుతు అక్షర నీలోఫర్ ఆసుపత్రి 29.12.2025 రోజున చనిపోయినధి.నిందితుడి వివరాల్లోకి వెళితే కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సర్ సిల్క్ కాలనీ ,కాగజ్ నగర్ కి చెందిన తన్నేరు బిక్షపతి తండ్రి నారాయణ. వయసు.44 సం,,లు, కులం: పద్మ శాలి, వృతి: పి.ఎం.పి డాక్టర్,మధు నర్సింగ్ హోమ్ లో చేసిన అనుభవంతో అమాయకులను మోసం చేసి అధిక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఎలాంటి అర్హత లేకున్న సపరేట్గా క్లినిక్ పెట్టుకోని 2010 సంవత్సరంలో కోయవాగులో స్నేహిత పేరిట ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసి క్లినిక్ ని నడిపిస్తున్నాడు. తేదీ 11. 11 .2025 రోజున ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కోయవాగు గ్రామానికి చెందిన మాదరవేణి అక్షర తండ్రి రవికుమార్ అనే అమ్మాయికి ట్రిట్మెంట్ చేసి అధిక డోసు లు గల ఇంజెక్షన్ లు ఇవ్వడం తో అక్షర కిడ్నీ లు పాడయి చనిపోయింది.

## బహిరంగ సభను
# జయప్రదం చేయండి

జనవరి 3 నుండి జిల్లావ్యాప్తంగా 9వ తేదీ వరకు ప్రచార జాతను జయప్రదం చేయండి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



**నేటి సాక్షి:** శతజయంతి ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రచార జాతను తాండూర్ మండలం ఐబిలో పార్టీ కార్యాలయంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి అనంతరం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య జేండా అవిష్కరణ చెయ్యడం జరిగినది అనంతరం జేండా ఊపి జాతను ప్రారంభించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ అనంతరం మాట్లాడుతూ భారత స్వాతంత్రం కోసం దున్నే వాడికే భూమి కావాలని భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం చేసి సుమారు 4,500 మంది కమ్యూనిస్టులు ప్రాణా త్యాగాలు చేసి తెలంగాణ విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో పోరాటాలు చేసి హక్కులు సాధించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది ఈ కార్యక్రమంలో జాతకు నాయకత్వం వహిస్తున్న, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, కార్యక్రమంలో పాల్గొన్నవారు తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్, రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, ఇప్పకాయల లింగయ్య, కే, వీరభద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, మిట్టపల్లి శ్రీనివాస్,చిప్ప నర్సయ్య, జిల్లా సమితి సభ్యులు, సాలిగామ సంతోష్ ,బొంతల లక్ష్మీనారాయణ,ఆడెపు రాజమౌళి, గుండా చంద్ర మాణిక్యం, భయ్యా మొగిలి, కొంకల రాజేష్ ,వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య,కామెర దుర్గ రాజ్, తాండూర్ మండల నాయకులు, ప్రహ్లాద్, వాసాల నాగరాజ్, సిపిఐ నాయకులు, అక్కపెల్లి బాపు, దాసరి లక్ష్మి,తెలంగాణ ప్రజానాట్యమండలి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు

# కాగజ్‌నగర్‌లో శ్రమదానం



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విటల్ ఆదేశాల మేరకు వార్డ్ నెంబర్ 9.లో రోడ్డులో గుంతలు ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది పడుతుండే ఎమ్మెల్సీ ఆదేశాల మేరకు ఈరోజు యూసఫ్ ఖాన్.ఆధ్వర్యంలో గుంతలను పూడ్చుడం ఎన్నో రోజులుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి నా ఫలితం లేదు అందుకు యూసుఫ్ ఖాన్ నడుము. రోడ్లపై గుంతలు పూడ్చారు. కాలనీలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఎవరు పట్టించుకోవడం లేదు ఏదైనా సమస్య ఉంటే కాలనీవాసులు తెలుపాలని ఆయన అన్నారు

## మహిళా విద్యా ప్రదాత పూలే

**ఘనంగా జయంతి ఉత్సవ వేడుకలు**



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని పురస్కరించుకుని శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తర్వాత వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే ఆశించిన మహిళా సాధికారత నేటితో ఆచరణ సాధ్యమైందని, ఇల్లాలు చదువు ఇంటికెలా వెలుగో నేడు గెలుపొందిన మహిళ ప్రజాప్రతినిధులు గ్రామాన్ని కూడా అన్ని రంగాలుగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గ్రామ సర్పంచ్ మారం సునిత-జలేంధర్ రెడ్డి మాట్లాడుతూ.. మా పాలనా కాలంలో పాఠశాల విద్య ప్రథమ ప్రాధాన్యత అంశమని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఉపన్యాస రూపంలో వివరించి, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానంచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సావిత్రిబాయి పూలే ను ఉద్దేశించి విద్యార్థులకు వివరించారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మహిళా మణులైన గ్రామ సర్పంచి మారం సునీత జలంధర్ రెడ్డి, ఉపసర్పంచ్ దాసరి కళ్యాణి, వార్డ్ సభ్యులు బొంగాని మాధవి లతో పాటు పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఆమె జీవితం మనందరి ఆదర్శం

**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల** కేటి దొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో ఘనంగా సావిత్రిబాయి జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గాజుల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ. ఆదర్శ విప్లవ స్త్రీ -సావిత్రి పూలే సావిత్రి పూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగావ్ గ్రామంలో జన్మించారు. 2 బాల్యం నుండే సహజాతంగా అబ్బిన పట్టుదల, జిజ్ఞాస వంటి గుణాలు భర్త జ్యోతిరావ్ సాహచర్యంలో మరింతగా వికాసం చెందాయి. మరాఠ ప్రాంతంలో పీష్వాల పాలన అంతమై, ఆంగ్లేయుల ఆధీనంలోకి వచ్చినా కూడా గ్రామాలలో ఆధిపత్య వర్గాల స్వభావం, పాలనా స్వరూపం మారలేదు.



3 ,1813 చార్టర్ చట్టము, 1835 మెకాలే విద్యా విధానంతో బ్రిటిష్ ప్రభుత్వం ఐరోపా విజ్ఞానం, శాస్త్రీయ విద్యల వ్యాప్తికి కృషి జ్యోతిరావు సావిత్రి భాయికి సహచరుడిగా లభించడం ఒక మహత్తర ఘట్టం. ఈ జంట భారతదేశ సాంఘిక విద్యా విప్లవానికి తమ శక్తినంతా ధారపోసారు. పూలె దంపతులు పునేలోని బుధవారపేటలో బాలికా పాఠశాలను 1848 జనవరి 1న ప్రారంభించారు. బాలికల పాఠశాల కావడంతో పని చేసేందుకు మగవారెవరూ ముందుకు రాలేని

## అక్రమ అరెస్టుపై రోడ్డెక్కిన ప్రజలు.

**200 రోజులుగా అక్రమ నిర్భందంపై మండిపాటు**

**ప్రభుత్వ రాజకీయ కక్షలపై ఆగ్రహం**

**మంగళంలో కొవ్వొత్తుల ర్యాలీ చేసిన ప్రజలు**



**నేటి సాక్షి తిరుపతి:**పది మందికి మంచి చేసే గుణం కలిగిన చెవిరెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ రణధీరపురం పంచాయతీ ప్రజలు రోడ్డెక్కారు.. గత 200 రోజులుగా అక్రమ నిర్బంధంలో పెట్టి రాజకీయంగా అణగదొక్కాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. చెవిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బంది పెడుతూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్న చంద్రబాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. చంద్రగిరి నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్క ర్ రెడ్డి అక్రమ మద్యం కేసులో అరెస్టు చేసి 200 రోజులు గడిచిన నేపథ్యంలో ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని రణధీర్ పురం, సప్తగిరినగర్ కాలనీ వాసులు కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు లక్ష్మీ నారాయణ, అశోక్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు పైకి వచ్చి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లిక్కర్ స్కామ్ పేరుతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా జైలులో నిర్బంధం చేశారన్నారు. ఏ తప్పు చేయకనే 200 రోజులుగా జైలు జీవితం గడిపే చెవిరెడ్డికి మంచి జరగాలని, కుట్రలు, కుతంత్రాలతో కళ్లు మూసుకున్న ఈ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా క్యాండిల్ ర్యాలీ చేస్తున్నట్టు చెప్పారు. తంబళ్ల పల్లె కేంద్రంగా జరిగిన నకిలీ మద్యం కేసును కప్పి పుచ్చడానికి చెవిరెడ్డి వంటి నాయకులకు బెయిల్ ఇవ్వకుండా ప్రభుత్వం అడ్డుకుంటోందని ఆరోపించారు.ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని, చెవిరెడ్డి కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా కార్యనిర్వాహక సభ్యురాలు 2. దీపశ్రీ, ఉపసర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, పంచాయతీల అధ్యక్షులు మహ్మద్ ఖాసీమ్ బాష, రజార్, వార్డు సభ్యులు మురగేష్, సతీష్, మురళి, భాస్కర్యాదవ్, మహేశ్వరరెడ్డి. మణి, మంజుల, ధనమ్మ, పార్టీ నాయకులు మోహన్, బాస్కరెడ్డి, రమేష్, ఎంయిఎస్ఆర్, శరన్, గిరిబాబు, రెడ్డప్ప, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా వర్తక కార్యవర్గం ఎన్నిక



**నేటి సాక్షి, ఎండపల్లి:** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలో కిరాణా దుకాణాల యజమానులంతా కలిసి సమావేశమై నూతనంగా గ్రామ కిరాణా వర్తక సంఘం కార్యవర్గాన్ని శనివారం ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యకులుగా సముద్రాల రమేశ్, మోతె సత్తయ్య లు, అధ్యక్షులుగా చేపూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ముంజాల రాజు, మోతే భూమేష్, ప్రధాన కార్యదర్శిగా బొమ్మగాని విజయ్, కోశాధికారిగా బొంగాని సత్తయ్య, కార్యదర్శి గా జాడి బాణయ్య ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు వ్యాపారస్తుల ప్రయోజనాలు కాపాడడానికి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సంఘటితంగా పనిచేస్తామన్నారు. ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి హామీ పేరు మార్చొద్దు



- పెండింగ్ లో ఉన్న ఉపాధి డబ్బులు వెంటనే విడుదల చేయాలి.
- బంటారం నుండి తోరుమామిడి కల్కోడ వరకు డబల్ రోడ్డు వెయ్యాలి.
- తాండూరు, వికారాబాద్ నుండి ఆర్టీసీ బస్సులు సంఖ్య పెంచాలి.
- సిపిఎం నాయకులడిమాండ్.
- గ్రామంలో వీధిలైట్లు వెయ్యాలి మంచినీళ్లు ఇవ్వాలి.
- రోడ్లు వెంటనే బాగు చేయాలి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి.

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా బంటారం మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ లక్ష్మయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ హాజరై మాట్లాడుతూ వికారాబాద్ నుండి తాండూరు నుండి తొర్మామిడి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం రోజుకు నాలుగు సార్లు పెంచాలి బంటారం నుండి తొర్మామిడి, కల్ కూడా వరకు డబల్ రోడ్డు ఏర్పాటు చేయాలని రోడ్డు బాగు లేక ప్రయాణికులు పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే బాగు చేయాలి. ఈ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు బంధు అమలు చేయాలి. గ్రామంలో మంచి నీళ్ళ సమస్య కరెంటు వీధిలైట్ల సమస్య వెంటనే పరిష్కరించాలి. ఈ ప్రాంతంలో రైతుల పండిస్తున్న చెరుకు పసుపు పత్తి ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. ఇక్కడ అనేక ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ మైనింగ్ ను వెంటనే అరికట్టాలి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 11 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తూ పేరు మారుస్తూ చట్టాన్ని, అందులో లోసుగులు పెట్టి బడ్జెట్ పెంచకుండా 40 శాతం రాష్ట్రాలు భరించాలి అంటూ రాష్ట్రాలకు ఇవ్వవలసిన బడ్జెట్ ఇవ్వకుండా రాష్ట్రాలపై భారాలు మోపడం కేంద్ర ప్రభుత్వం పద్ధతి సరికాదు. మోడీ ప్రభుత్వం రకరకాల పేరుతో ఉపాధి హామీ పథకం పేదలకు రైతులకు కూలీలకు దక్కకుండా చేస్తూ ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదు తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు కార్మిక ఉపాధి వ్యతిరేక బిల్లులను వెనక్కి తీసుకోవాలి లేని రాబోయే కాలంలో బీజేపీకి పుట్టగతులు లేకుండా చేసేందుకు రైతులకు కూలీలు కార్మికులము పోరాటాలకు సిద్ధమవుతామణి, హెచ్చరిస్తున్నాము. అనేక పోరాటాల ఫలితంగా పోరాడి తెచ్చుకున్న 21 సంవత్సరాల ఉపాధి హామీ చట్టాన్ని, కార్మిక, రైతు చట్టాలను నేడు మోడీ ప్రభుత్వం తన మంద బలం ఉందనే పేరుతో పార్లమెంటులో బిల్లులు తేవడం మార్చడం సరైన పద్ధతి కాదు. దేశ సంపదను, కార్మికుల రైతుల సంపదను కార్పొరేట్ అంబానీ ఆదానీలకు భూస్వాములకు కట్టుపెట్టడం సరైన పద్ధతి కాదు. పేదల ఓట్లతో గద్దెనెక్కిన కేంద్ర పాలకులు వైఖరి మార్చు కానిచో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పాలకులకు హెచ్చరిస్తున్నాము. కర్ణాటక బార్డర్ లో ఉన్న బంటారం మండల గ్రామాలను పేదలకు పాలకులకు సంబంధం లేదు అన్నట్లుగా వదిలేయడం సరికాదు. ఈ వెనుకబడ్డ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ఈ పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిచో ఆందోళన పోరాటాలు తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, సిపిఎం గ్రామ నాయకులు లక్ష్మణ్, మంత్రి లక్ష్మయ్య, బండి నరసింహులు, కార్మిక సంఘం నాయకులు ఏసన్న వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలి





**నేటి సాక్షి :**పాములపాడులోని, జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర పిఆర్టియు నంద్యాల జిల్లా క్యాలెండర్, డైరీ లను పిఆర్టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష ఆధ్వర్యంలో మండల విద్యాధికారి-1 బాలాజీ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీధర్ రెడ్డిలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష మాట్లాడుతూ పలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి. 30% మధ్యంతర భృతి ఐఆర్ ప్రకటించాలి. పెండింగ్ డిఎలు ఇవ్వాలని కోరారు. 2003 డీఎస్సీ పాత పెన్షన్ అమలు వేగవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల అర్థిక బకాయిల సరెండర్ లీవ్ ఏపీజిఎల్ఐ క్లెయిమ్స్ తదితరాలు చెల్లించాలని కోరారు. సిపిఎస్ వారికి పాత డిఎ బకాయిలు చెల్లించాలి అని అన్నారు. అనంతరం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష, పిఆర్టియు రాష్ట్ర నాయకులు డి.రవి, జిల్లా నాయకులు రమేష్ రెడ్డి, రామచంద్రయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.సాంబశివుడు, పి.హరినాథ్ బాబు, మండల నాయకులు రంజిత్ కుమార్, విజయ్, దాక్షాయిని భాయి, ఉపాధ్యాయులు హైమవతి, రాంప్రసాద్, జయలత, మనోరంజని, శివనాగ లక్ష్మీ లతో కలిసి ఎంఈఓ-1 బాలాజీ నాయక్ కు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం, డైరీ చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# పుష్కరాలకు ముందస్తు ఏర్పాట్లు



- ధర్మపురి పట్టణానికి మాస్టర్ ప్లాన్..
- గోదావరి పుష్కరాల ప్రణాళికపై ప్రాథమికంగా సమీక్షించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ వయోవృద్ధులు, వికలాంగులు, మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు):** జూలై 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బిఇంజనీరింగ్ మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు మరో ఏడాదిన్నర సమయం ఉన్నందున ధర్మపురి పట్టణాన్ని ఆధ్యాత్మిక పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని పుష్కరాలపై కలిసి చేపట్టిన ప్రాథమిక సమీక్షలో అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2027లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.పుష్కర ఘాట్లకు వచ్చే వారికి ఎలాంటి అవాంతరాలు లేకుండా లింకు రోడ్లు, మరియు ఇతర వసతులు శాశ్వతంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ప్రవేశించే గోదావరి నది తీరం వెంట ఉన్న గ్రామాల్లో పుష్కర ఘాట్లను ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు సూచించారు. పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. 2015 సంవత్సరంలో 1.50 కోట్లు భక్తులు రాగ ఈసారి 4.50 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఎంతమంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లతో పాటు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలన్నీ ఉండేలా ప్లాన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో వివిధ అంశాలను ఘాట్లు, రోడ్లు, సానిటేషన్ మరియు పైప్ లైన్లు ఈ అంశాల వారిగా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుని సమగ్రమైన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. గోదావరి నది వెంట పురాతన ఆలయాలను గుర్తించి మరమ్మత్తులు, కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రణాళికలు రూపొందించాలని కోరారు.జిల్లా మంత్రిగా నేను, జిల్లా కలెక్టర్ ఎల్లవేళలా అధికారులకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఈరోజు జరిగిన మొదటి సారిగా సమీక్షించిన అంశాలను ఆయా శాఖ అధికారులు అనుసరించి మరో సమీక్ష వరకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ , ఆర్డీవో మధుసూదన్,శిక్షణ డిప్యూటీ కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.